27.6.61

స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 168 :: హైదరాబాద్, మంగళవారము 27 - 6 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

కృష్ణమీనన్ జెనివా ప్రయాణం వాయిదా

బొంబాయి, జూన్ 26

నేటి సాయంత్రం ఇక్కడికి వచ్చిన కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ తమ జెనివా ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. జూలై లో జెనివాలో జరుగుతున్న 14 రాజ్యాల సమావేశంలో పాల్గొనడానికి వీరు జెనివాకు బయలుదేరి ఉండిరి.

ఢిల్లీకి వచ్చినతర్వాత న్యూఢిల్లీలోని విదేశాంగ వ్యవహారాల మంత్రాంగ అధికారులతో టెలిఫోన్ లో సంప్రదించారని తమ ప్రయాణాన్ని రద్దుచేసుకున్నారని తెలుసున్నది. నేటిరాత్రి వీరు జెనివాకు బయలుదేరవలసి ఉండగా రేపు ఉదయం ఢిల్లీకి వెళుతున్నారు.

జాతీయ శరీర దార్ఢ్యాభివృద్ధి ఉద్యమం

ఊటీలో అఖిల భారత చర్చాగోష్ఠి

న్యూఢిల్లీ, జూన్ 26

జాతీయ శరీర దార్ఢ్యాభివృద్ధి ఉద్యమంపై అఖిలభారత చర్చాగోష్ఠి ఉదకమండలంలోని ఊటీ వద్ద లో జులై 11 నుంచి 16 వరకు జరుగుతుందిదేశంలో జాతీయ శరీరదార్ఢ్యాభివృద్ధి ఉద్యమాన్ని పరివ్యాప్తం చేయడానికి అవలంబించవలసిన సాధనవిధానాలను ఈగోష్ఠిలో పరిశీలిస్తారు. కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఏర్పాటుచేస్తున్న ఈచర్చాగోష్ఠికి రాష్ట్రప్రభుత్వాలు కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు హాజరౌతారు. సమాజసంక్షేమశాఖ మంత్రిత్వశాఖ, అంతర్విశ్వవిద్యాలయబోర్డు, రైల్వేక్రీడలకంట్రోలుబోర్డు, సాయుధసైన్యాలక్రీడల కంట్రోలుబోర్డు ప్రతినిధులుకూడాపాల్గొంటారట.

ప్రజాస్వామ్య సక్రమనిరగ్రహణకు సమర్థమైన న్యాయవ్యవస్థ

కలప వ్యాపారస్తుల ఇబ్బందులు

ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని హామీ

హైదరాబాద్, జూన్ 26

కలప వర్తకులకు వారి వ్యాపారంలో యెదురయ్యే ఇబ్బందుల దూరంచేయడానికి ప్రభుత్వము సర్వదాసంసిద్ధంగా ఉన్నదని ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు హామీఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ కలపవర్తకుల సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ యీ వర్తకుల ప్రతిపాదన ప్రభుత్వము సానుభూతితో పరిశీలించ గలదన్నారు. కలపపై వేయబడే బహుముఖ అమ్మకము పన్నును ఏకస్థాయి అమ్మకం పన్నుగా మార్చాలని కలపవర్తకులు కోరారు.

దేశాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నం జరుగుచున్నదని యెక్కువడబ్బు ప్రజల చేతుల్లోకి రావడంవల్ల వారి కొనుగోలు శక్తి పెరుగుతున్నదన్నారు.

పరిపర రాష్ట్రాల స్థాయిలోకి మన రాష్ట్రపు అటవీ సంపదను తేవాలన్నారు.

రాష్ట్ర వ్యవసాయ, అటవీ శాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అడవులు మన రాష్ట్రపు సహజసంపద అని అన్నారు. అడవులను పరిరక్షించడమేకాక వానిని అభివృద్ధిపరచాలని భూసారపరిరక్షణకు అడవుల పెంపకం అవసరమని సూచించారు. నేడు ఉక్కు, ఇనుము, మార్కెట్ లోకి పుష్కలంగా వస్తూ ఉండటంతో గృహ, తదితర నిర్మాణ పనులకు కలప అవసరం తగ్గిపోతున్నదని శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు. అటవీ సంపదను తగ్గించగల డిమాండ్ల ప్రభుత్వంముందు ఉంచవద్దని సలహా యిచ్చారు.

తొలుత కలపవర్తకుల సంఘప్రధాన డాక్టర్ పి. మోహనరావు మంత్రుల ఆహ్వానించారు. కలపపరిశ్రమ చాలా శైశవస్థితిలో ఉన్నదని బహుముఖ అమ్మకంపన్ను ఈ వ్యాపారానికి అవరోధంగా ఉన్నదని అన్నారు.

వరంగల్ పురపాలక సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు

కాంగ్రెస్ అభ్యర్థులుగా పి. ఉమారెడ్డి, ఎ. సత్యనారాయణ గార్ల ఎన్నిక

వరంగల్, జూన్ 26

వరంగల్ పురపాలక సంఘ కాంగ్రెస్ పార్టీ సమావేశమునకు పర్యవేక్షణ జరిపిన ఎ. పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. రాజేశ్వరరావు అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు శ్రీయుతులు పి. ఉమారెడ్డి, ఏ. సత్యనారాయణ ఎన్నికైనట్లు ప్రకటించారు. పురపాలకసంఘ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు యీ యిరువురు అధికార కాంగ్రెస్ అభ్యర్థులని కూడ ఆయన ప్రకటించారు.

పై ఎన్నికలు నేడు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో నిర్వహింప బడినవి.

కేరళ పి. ఎస్. పి. మంత్రులు

స్పీకర్ చే అవిశ్వాసతీర్మానం త్రోసివేత

త్రివేంద్రం, జూన్ 26

కేరళ మిశ్రమ మంత్రివర్గములోని ప్రజాసోషలిస్టుపార్టీ మంత్రులు శ్రీ పట్టంతానుపిళ్ళై ముఖ్యమంత్రి చంద్రశేఖరన్ న్యాయ రెవెన్యూ శాఖల మంత్రి డి. దామోదరన్ పోట్టి పబ్లిక్ వర్క్స్ మంత్రిపై కేరళ శాసన సభలో సి.జి. జనార్దన్ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని కేరళ శాసన సభస్పీకర్ సి హెచ్.మహమ్మద్ కోయా నేడు త్రోసివేశారు.

హామర్ షెల్డు ఢిల్లీ రాక

జులై 10 వ తేదీ తర్వాత

న్యూయార్కు, జూన్ 26

సమితి ప్రధానకార్యదర్శి హామర్ షెల్డు జులై 10 నుండి జెనివాలో జరిగే ఆర్థిక సాంఘిక కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న తర్వాత ఢిల్లీకి వెళ్ళగలమని నేడు ఇక్కడ ప్రకటించాడు. ఢిల్లీకి వస్తూ వీరు మధ్యలో కైరోను సందర్శించగలరు.

న్యాయాధికారుల బాధ్యతలగూర్చి శ్రీ సచార్ ఉద్బోధ

ఉద్యోగ విరమణానంతరం న్యాయాధికారులు ప్రభుత్వహోదాలు స్వీకరించరాదు

హైదరాబాద్, జూన్ 26

న్యాయాధికారులుగా పనిచేసినవారు తమ ఉద్యోగ విరమణానంతరం యెట్టి ప్రభుత్వ ఉద్యోగాలనుకూడ స్వీకరించగూడదని ప్రజాస్వామ్యము సక్రమంగా పనిచేయుటకు అర్హత, సమర్థత, స్వతంత్రత కలిగినట్టి న్యాయాధికారులవసరమని నేడు యూనివర్సిటీ క్యాంపస్ లో క్రిమినల్ జుడిషియల్ అడ్మినిస్ట్రేషన్ సదస్సు నారంభిస్తూ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ అభిప్రాయ పడ్డారు.

నేరపరిశోధన జరుపునట్టియు, నేరారోపణ చేయునట్టియు సంస్థలు ప్రజామన్నన కు పాత్రమవుటకు యెన్నోవిషయాలను నేర్చుకోవాల్సియుంటుందని, ప్రతి అధికారి గౌరవంతో ముగియాలను అభిప్రాయం తప్పు అభిప్రాయమని, ఏదోవిధంగా శిక్ష విధింపజేయాలను వుద్దేశంతో సాక్ష్యాలను యెవరోఒకరు తారుమారు చేయుట గర్హణీయమని, ఒక వున్నతాధికారి తనక్రిందివుద్యోగులను తప్పుడు సాక్ష్యాలను సిద్ధంచేయుటకు పురికొల్పి, వారు నమ్మకంగా, న్యాయబద్ధంగా పనిచేస్తారని ఆశించలేడని శ్రీ సచార్ అన్నారు.

ప్రజాస్వామ్యము సక్రమంగా నిర్వహింపబడుటకు అర్హత, సమర్థత, స్వతంత్రతగలన్యాయాధీర్పులుఅవసరం కనుకనే న్యాయస్థాన స్వాతంత్ర్యపరిరక్షణకు సదా నేను శక్తికొలది సహాయం చేశాను. కొన్నివేళల కొన్నివిషయాలు తప్పుగాతోచినా ప్రజలకు న్యాయస్థానాల్లో నమ్మకమున్నంతవరకు మన ప్రజాస్వామ్యమున కెట్టి బెడదయూ యుండదని నాఅభిప్రాయం" అన్నారు శ్రీ సచార్.

న్యాయవాదులకు శ్రీ సచార్ ఒక సలహాయిస్తూ చట్టబద్ధమైన శిక్షలు డబ్బుకు, ఒత్తిడిలకు లోబడకూడదని నమ్మకం కలిగిన వారివలన దోచుకోబడునట్టి లేక అణచబడినట్టి వారికి న్యాయవాదులుతప్ప దిక్కు యెవరూ లేరని, వ్యాయస్థానతీర్పులను డబ్బులోను పైవారినుండి ఒత్తిడులలోను ప్రభావితంచేయుటను ఎదుర్కొనుట కన్నా మంచివని యింకోటి లేదని పలయన, సాంఘిక వ్యవస్థ సక్రమంగా యుండుటకు నిష్పక్షపాతమైనట్టి తీర్పులవసరమని, న్యాయవాదులుగొప్ప పేరు ప్రతిష్ఠలు సంపాదించుకొన్న మనవూర్వుల విధానాలను మనమనుసరించాలని శ్రీ సచార్ సూచించారు.

రాజకీయ, అధికార ఒత్తిడులు లేకున్న న్యాయతీర్పులు సునాయాసమే అవుతాయి. అట్టి ఒత్తిడులుంటే ఎదుర్కొనుట మనదేశంలో యెంతైనా అవసరమని శ్రీ సచార్ అన్నారు.

"న్యాయము గుడ్డిది అదేరీతి న్యాయాధికారులుగూడ వివాదములోనున్న కక్షులను గుర్తించుటలోనేకాక తమ బాధ్యతా నిర్వహణలో స్వప్రయోజనాలకేమైనా ముప్పు వాటిల్లునేమోనను విషయంలో కూడగ్రుడ్డిగానుండాలి. న్యాయనిర్వహణ జరుపువారు అన్ని విషయాలకన్నా న్యాయమునకే ప్రాధాన్యం యివ్వాలి. అంతకన్నా వారినుండి మనమాశించేది యేమీలేదు" అని గవర్నర్ తెలిపారు.

నేరశాస్త్రంలో సంబంధంకల్గినపుడు తాము మానవసమస్య నెదుర్కొనుచున్నామను సంగాన్ని మరువరాదు. చాలామంది నేరస్థులపై తగు శ్రద్ధవహించి తిరిగి నేరాలు చేయకుండా నిరోధించవచ్చు. నేరస్థులను తయారుచేసే సాంఘిక వాతావరణాన్ని విస్మరించి నేరస్థులనే కేవలం లక్షిస్తూపోయినట్లో ముందుముందు సాంఘిక వ్యవస్థ క్షీణించేభయముందని గవర్నర్ హెచ్చరించారు.

(వివర పేజి చూడుడు)

నవంబరు వరకు గుల్హాతికమిషన్ నివేదిక

బెంగ్లూర్ లో గుల్హాతి ప్రకటన

బెంగ్లూర్, జూన్ 26

కృష్ణా గోదావరి మిగులు జలాల తేల్పుడానికై కేంద్రంచే నియమింపబడిన గుల్హాతి కమిషన్ రైల్ మెన్ ఎన్ డి. గుల్హాతి కమిషన్ మిగతా సభ్యులు శ్రీ ఎన్. ఆర్. సి. హూన్ ల వెంట ఇక్కడికి వచ్చారు. వచ్చే నవంబర్ వరకు తమనివేదిక సిద్ధం కాగలదని ఈలోగా ఈ రెండునదులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించుకోగలమని కృష్ణా గోదావరుల ముఖప్రాంతాన్ని సందర్శించగలమని ఇక్కడ గుల్హాతి తెలిపాడు. ఈకమిషన్ మైసూర్ ముఖ్యమంత్రిని పబ్లిక్ వర్క్స్ మంత్రిని రేపు కలువగలదు. బెంగ్లూర్ నుండి ఢిల్లీకి ఈ నెల 30 వ తేదీన కమిషన్ బయలుదేరగలదు.

అస్పృశ్యతా నివారణకు సేవాశ్రమ కృషి

డా॥ లక్ష్మీనర్సయ్య ప్రశంస

హైదరాబాద్, జూన్ 26

హైద్రాబాద్ నగర పరిసరాల్లోని హరిజన బస్తీలలో అస్పృశ్యతా నివారణకై స్థానిక భారత సేవాశ్రమ సంఘము ఒక ఉద్యమాన్నారంభించింది.

మొన్ననిన్న అల్వాల్ లోను, వెంకటాపురంలోను డా॥ లక్ష్మీనర్సయ్య ఎమ్.ఎల్.ఎ. (జిల్లా పరిషత్ అధ్యక్షులు), సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు శ్రీ ఎమ్. వి. రాజారావు గారల అధ్యక్షతన సంఘార్యదర్శి సమక్షమున సమావేశములు నిర్వహింపబడినవి ఈ సమావేశాల్లో సంఘ కార్యదర్శి స్వామి శ్రీ అద్వైతానంద్ జీ ఉపన్యసించారు.

అస్పృశ్యత అను సాంఘిక దురాచారం చాలాకాలంనుండి హిందూమతంలో ఒక కళంకంగాయుండని, వేదాలలోని అస్పృశ్యతకు బీజము పడినా తర్వాతకాలంలోనే హిందూమతంలోకి యిది వచ్చిందని, యీ అస్పృశ్యతా దురాచారం వల్ల జాతీయాభివృద్ధికి ఆటంకం కలుగుచున్నదని, యీ సాంఘిక దురాచారాన్ని రూపుమాపుటలో ప్రభుత్వానికి మతనాయకులు సహాయమిచ్చుటకు ముందుకురావాలని శ్రీ అద్వైతానందజీ కోరారు.

ప్రభుత్వం అస్పృశ్యతా నిర్మూలనకై ఉచిత ద్రవ్యాన్ని వెచ్చించుచున్నా ప్రజాసహకారం లేనిది ఉద్యమం ఫలవంతం కాదని, యీ విషయంలో భారత సేవాశ్రమ సంఘ సేవలు, మిక్కిలి ప్రశంసనీయమైనవని డా॥ లక్ష్మీనర్సయ్య చెప్పారు

అస్పృశ్యతా నివారణోద్యమాన్ని భారత సేవాశ్రమసంఘము సమర్థవంతంగా నిర్వహించిన తన శాఖ తప్పక వీలైన సహకారాన్నందజేస్తుందని శ్రీ ఎమ్. వి. రాజారావు హామీ యిచ్చారు.

శ్రీ యుతులు ఎల్. సుబ్బయ్య, టి. గజరాజ్, బషీరుద్దీన్ అహమద్, శ్రీమతి ఈశ్వరీ దేవికూడా యీసందర్భమున ఉపన్యసించారు.

స్వామి అభయానందగారి రామాయణంపై మ్యాజిక్ లాంటర్న్ స్లయిడ్లను ప్రదర్శించారు. స్థానిక ప్రజల సహకారంచే పై రెండు గ్రామాల్లో సభలు నిర్వహింపబడినవి.

'స్థానికసమస్యలదృష్టితో దేశసమస్యల్ని నిర్లక్ష్యపరచరాదు'

జయపూర్ లో శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధ

జయపూర్, జూన్ 26

స్థానికంగాఉండే స్వల్పసమస్యలతో సతమతంకాకుండా దేశంఎదుట ఉన్న ప్రధాన సమస్యలపట్ల దృష్టిసారించాల్సిందిగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నిన్న యిక్కడ కాంగ్రెసు కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ అన్నారు. స్థానికసమస్యలు ప్రధానమైనవేనని అయినా వాటికి అనవసర ప్రాముఖ్యం కల్పించడంద్వారా దేశ సమస్యల్ని విస్మరించరాదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

కాంగ్రెసు రాజకీయసంస్థకాదు, జాతీయసంస్థ అని శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటించారు. కాంగ్రెసుకు ఏసంఘటన ఎదురైనా దాని ప్రభావం దేశంపై ఉంటుందని కాంగ్రెసు మండి అధికారాన్ని హస్తగతంచేసుకొని సుశిక్షితమైన ప్రభుత్వాన్ని స్థాపించగల పార్టీ మరోటి లేదని అందువల్ల కాంగ్రెసువాదుల బాధ్యత గురుతరమైనదని తెలిపారు.

భారతదేశమంతయూ ఒక్కటేనని యీఐక్యభావంలేకుంటే మనదేశాన్ని పరిచిన్న దేశమైనా ఆక్రమించగలదని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు.

జోధపూర్, నాగపూర్, పాలిపాగ్రాంశాల్లో రెండుదినాలు పర్యటించి యిక్కడికి వచ్చిన శ్రీ సంజీవరెడ్డి విమానంలో ఢిల్లీ వెళ్లారు.

తరుస లావోస్ ప్రపాదన

చైనా నిరాకరణ

జెనివా, జూన్ 26

తటస్థ లావోస్ ఏర్పాటుకై ఫ్రెంచి అమెరికన్ వర్గాలు రూపొందించిన ముసాయిదాప్రతిపాదనల చైనా నేడు నిరాకరించింది. లావోస్ పై అంతర్జాతీయ ధర్మకర్తృత్వాన్ని రద్దదలచిన ఇండోచైనాలోయుద్ధజ్వాలలుబయలు దేరగలవని హెచ్చరించింది.

లావోస్ పై ప్రారంభమైన 14 రాజ్యాల సమావేశంలో ప్రసంగిస్తూ చైనావిదేశాంగమంత్రిచెన్ యి పైవిధముగా ప్రకటించాడు.

కువైత్ పై ఇరాక్ క్లెయిము

ఏర్పడనున్న పరిణామాలపై బ్రిటన్ పరిశీలన

లండన్, జూన్ 26

పర్షియన్ జల సంధిలోని నూనె గనుల రాష్ట్రం కువైత్ ఇరాక్ అంతర్భాగమని ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ కాసిం చేసిన ప్రకటనవల్ల ఏర్పడే పరిణామాల బ్రిటన్ కువైత్ అధికారులు పరిశీలిస్తున్నారు.

కువైత్ అర్ధ శతాబ్దానికి పైగా బ్రిటిష్ రక్షణాధికారంలోఉండివారం రోజులక్రితమే స్వతంత్రమైనదిగా ప్రకటింపబడినది. ఈ నూనెగనులప్రాంతం ఇరాక్ దని వాస్తవముగాఇదిఇరాక్ కు చెందాలని దానిని వేరు పరచి స్వప్రయోజనాలకు వాడుకొనేందుకు బ్రిటన్ స్వతంత్ర రాజ్యంగా దానిని గుర్తించ ఎత్తువేసినదని ఇరాక్ ప్రధాని కాసిం విమర్శించాడు.

బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు కాసింప్రకటనపై వ్యాఖ్యానిస్తూ కువైత్ ఇరాక్ రెండూ స్వతంత్ర దేశాలని వానిమధ్య ఉండవలసిన సంబంధాలు అవే నిర్ణయించుకోవాలన్నారు.

ఇరాక్ సాయుధ దళాల అధికారి ప్రకటన

బగ్దాద్, జూన్ 26

కువైత్ తమకు చెందాలని ఇరాక్ ప్రధాని చేస్తున్న క్లెయిమును ఇరాక్ సైన్యాలు బలపరుస్తున్నాయని అని ఇరాక్ ప్రధాని ఆదేశన ఉన్నాయని ఇరాక్ సైనిక ప్రధానాధికారిప్రకటించాడు. ఇరాక్ ప్రధాని ప్రకటన ఇరాక్ లోని బ్రిటిష్ రాయబారిని ఆశ్చర్యచకితునిగా చేసిందని తెలుస్తున్నది.

చెట్టుకొమ్మ విరిగి ఇరువురు మృతి

ఇందోర్, జూన్ 26

ఇక్కడికి 15 మైళ్ల దూరంలోగల మాహోవద్ద మొహర్రం ఊరేగింపు వెళ్ళుతుండగా చెట్టు ఎక్కికూర్చొని చూస్తున్నవారు ఆ చెట్టుమండ విరిగి పడటం వల్ల ఇరువురు చనిపోయారు. మరో 8 మందికి గాయాలు తగిలాయి.

బ్రిటన్, సోవియట్ సహ అధ్యక్షుల భేటి

లావోస్ కమిషన్ అవసరాలగూర్చి

జెనివా, జూన్ 26

14 రాజ్యాల లావోస్ సమావేశ బ్రిటన్, సోవియట్ సహ అధ్యక్షులు శ్రీ మాల్కమ్ మాక్డొనాల్డు, జార్జి పుష్కిన్ 14 రాజ్యాల సమావేశ 23వ ప్లీనరీసెషన్ ప్రారంభమగుటకు ఒకగంటముందు నేటి ఉదయ మిచట సమావేశమయ్యారు.

లావోస్ లోని అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ కు అవసరమగు సాంకేతికపరికరాలనుగూర్చి, మే 16వ ప్రారంభమైన 14 రాజ్యాల సమావేశ భవిష్యత్ కార్యక్రమాన్ని గూర్చి వారిద్దరు చర్చించినట్లు రాయబార వర్గాలద్వారా తెలిసింది.

కంట్రోల్ కమిషన్ కు యెట్టి పరికరాలవసరమో భారత ప్రతినిధి ఇండియా ప్రతినిధివర్గానికి తెలియజేసినట్లునేడిచటఅధికారిక్యా తెలిసింది.

కెనడా ప్రతినిధి వారం క్రితమే అంతర్జాతీయ సంఘానికి 3 హెలికాప్టర్లు, 3 తేలిక విమానాలు 20బీపులు, వైర్ లెస్, యితర పరికరాలు లభింపచేయాలని సూచించారు.

పోలిష్ ప్రతినిధివర్గానికి కంట్రోల్ కమిషన్ లోని తమప్రతినిధి యింతవరకేమీ తెలుపలేదు.

కంట్రోల్ కమిషన్ లావోస్ లో క్రమంగా, సమర్థవంతంగా యుద్ధ విరమణనమలు జరిపించుటకు స్వంత పరికరాలను కల్గియుండాలని పశ్చిమ దేశాలు కోరినా సోవియట్, యితర కమ్యూనిస్టు ప్రతినిధివర్గాలు కమిషన్ లాలోస్ నుండే పరికరాలను పొందాలని పట్టుబట్టింది.

14 రాజ్యాల సమావేశం భవిష్యత్ కార్యక్రమంలో సోవియట్, ఫ్రెంచి, అమెరికా దేశాలు లావోస్ మ తటస్థంగా నుంచుటకు సిద్ధంచేసిన పథకాలను వివరంగా పరిశీలించుట జరుగవచ్చని దౌత్యవర్గాలు భావిస్తున్నవి.

.....

బర్మా భారతీయులకు మనిఆర్డరు సౌకర్యాలు

న్యూఢిల్లీ, జూన్ 26

బర్మాలోని భారత జాతీయులు తమ స్వదేశానికి మనిఆర్డర్ల పంపుకొనే సౌకర్యాల్ని బర్మా ప్రభుత్వం నిలివేయకుండా కోరవలసినదిగా రంగూనులోని భారత రాయబారిని భారత ప్రభుత్వం ఆదేశించినది.

గోడకూలి ఆరుగురి మృతి

న్యూఢిల్లీ, జూన్ 26

ఇక్కడ ఒక ఫ్యాక్టరీ గోడకూలి ఆరుగురు చనిపోయారు ఢిల్లీ ఫైర్ బ్రిగేడ్ వచ్చి పేగ్ గోడ శిథిలాలు తీసివేసున్నది.

బెంగాల్ లో నాలుగు భాషలు

నిర్బంధ పఠనీయాలు!

అస్సాం భాషా వివాదాన్ని గురించి ప్రస్తావించి ముఖ్యమంత్రి డా॥ రాయ్ వెల్లడి

కలకత్తా, జూన్ 26

అస్సాంలో భాషా సమస్యను పరిష్కరించేందుకై కాచార్ సంగ్రామ పరిషత్తుకు తాను సూచించదగిన ప్రతిపాదన ఏమీలేదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ నేడన్నాడు.

రాష్ట్రాన్ని బహుభాషా రాష్ట్రముగా ప్రకటించాలని తాను అన్న మాటలు ఒక్క రాష్ట్రానికి దేనికో సంబంధించినవి కావనీ దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందినవనీ డా॥ బి. సి. రాయ్ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. కేంద్రం, ముఖ్యమంత్రులందరి మధ్య సంప్రదింపుల అనంతరం ప్రతిపాదనకు చెందిన వివరాలు సిద్ధపరుపబడవచ్చునని రాయ్ అన్నారు. ఒకవేళ అలాంటి ప్రతిపాదన అంగీకారమైతే వచ్చే జనరల్ ఎన్నికల అనంతరం అమలుపరచవచ్చునని ఆయన అన్నారు.

సెకండరీ పాఠశాలల్లో ఇంగ్లీషు, హిందీ, బెంగాలీ, సంస్కృతం యీ నాలుగు భాషలనూ నిర్బంధ పఠనీయాలు కావిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఒక ప్రకటన చేయబోతున్నట్లు డా॥ రాయ్ ప్రకటించారు.

రేపు ఢిల్లీ వెళ్ళేముందు కాచార్ సంగ్రామ పరిషత్తు ప్రతినిధులు తనను కలుసుకుంటారనిడా॥ రాయ్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి

నూతన కార్యవర్గం ఏర్పాటు

హైదరాబాదు, జూన్ 26

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షులు శ్రీ ప్రభాకర్ జీ ప్రదేశ్ సర్వోదయ మండలి కార్యవర్గాన్ని ఈ క్రింది విధంగా పునర్నిర్మాణం చేశారు.

అధ్యక్షులు: శ్రీ ప్రభాకర్ జీ., కార్యదర్శులు: శ్రీ సి. వి. చారి శ్రీ ఆర్. కె. రావు, శ్రీ జి. ఆంజనేయులు. కోశాధికారి: శ్రీ పి. వి. రాఘవన్, సభ్యులు: శ్రీ సాధు బ్రహ్మాణ్యం, శ్రీ గోపరాజు రామచంద్రరావు, డాక్టరు వెంపటి సూర్యనారాయణ, శ్రీ ఉమ్మెత్తల కేశవరావు శ్రీ వి. వీరబ్రహ్మం, శ్రీ కె. కోదండరామిరెడ్డి, శ్రీ బి. వెంకటాంరావు, శ్రీ సురభి శేషశర్మ, శ్రీ కె. సన్యాసిరావు, శ్రీ మతి అల్లాడిఅన్నపూర్ణ డాక్టరు రాజశేఖరరావు. సాధారణ సమితి తీర్మానములను ఆచరణలోకి తెచ్చుట వివిధ కార్యనిర్వహణకు వలయు సమితులను, ఉపసమితులను, యేర్పరచి వాని కార్యకలాపాలను పర్యవేక్షించుట, అదుపులోనుంచుట, నడిపించుటసర్వోదయమండలిఆదాయ వ్యయ అంచనాలను తయారు చేయుట, అత్యవసర సందర్భములలో మండలిచే నియమింపబడిన సమితి నైన ఉపసమితినైనను దద్దుచేయుట, మరియు వాటిస్థానే శాశ్వతిక సమితులను యేర్పాటు చేయుటపై కార్యవర్గ విధులని కూడ ప్రకటించబడింది.

111 మంది ప్రభుత్వోద్యోగులపై విచారణలు

ప్రత్యేక పోలీసుశాఖ మే నెల నివేదిక

న్యూఢిల్లీ, జూన్ 26

ప్రత్యేక పోలీసుశాఖ ఈ సంవత్సరం మే నెలలో 111 మంది ప్రభుత్వోద్యోగులపై బహిరంగవిచారణప్రారంభించింది. అందులో 15 మంది గెజిటెడ్ ఉద్యోగులున్నారు.

వారిలో ఇద్దరు గెజిటెడు ఉద్యోగులు రైల్వేలకూ, ఇద్దరు రక్షణ శాఖకు, చెందివున్నారు. కేంద్ర ఉక్కుగనులు, ఇంధనాల మంత్రిత్వ శాఖ, వైజ్ఞానిక పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందినవారు ఇద్దరేసి వున్నారు. కేంద్ర పునరావాస కల్పన, ఆర్థిక వ్యవహారాలు, ఆహారం, వ్యవసాయం, వాణిజ్యము పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఒక్కొక్కరు వున్నారు.

తంతి తపాలశాఖ, పూర్వపు హైదరాబాదు రాష్ట్రానికి చెందిన వారొక్కరూ వున్నారు.

గత పది సంవత్సరాలలో యిట్టి వర్పాలీజిల్లాలో యెప్పుడూ కురియలేదట గతరాత్రివరకు పై ప్రాంతాలలో 212 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. గాంధారోడ్ బార్మర్ లమధ్య రైల్వేరైలు చెడిపోవుటవల్ల కొంతవరకు రైళ్ళు రాకపోకలకు కూడ అటంకమేర్పడింది.

1961 మే నెలలో మొత్తం 18 మందికి శిక్షలు, జరిమానాలు విధించబడ్డాయి. వారిలో అర్గురు ప్రభుత్వోద్యోగులు. 7 గురు యితరులు. వారికి ఒక సంవత్సరంవరకూకఠినశిక్ష, 2,350 రూపాయలు జరిమానాలు విధించబడ్డాయి.

వారిలో యీ క్రిందివారున్నారు: ఈశాన్య రైల్వేకు చెందిన స్టేషనుమాస్టరు శ్రీ సి. యం పాల్, రైల్వే సొమ్మును అపహరించి దొంగలెక్కలు వ్రాసినందుకు ఆయనకు ఒక సంవత్సరం కఠినశిక్ష, 200 రూపాయలు జరిమానా విధించబడింది. ఖైతల్ నుండి పోస్టాఫీసులోని సిగ్నలర్సు ఆర్. ఎస్. గాంధి, ముకుంద్ లాల్ లకు ఆరేసి నెలలు కఠినశిక్ష, 100 రూపాయలు జరిమానా విధించబడ్డాయి.

ఆనెలలో 17 మంది ప్రభుత్వోద్యోగులపైలంచగొండితనం, అక్రమలావాదేవీలు, మోసం, ద్రవ్యాపహరణ నేరాలకు ప్రాసిక్యూషన్లు దాఖలు చేయబడ్డాయి.

ఆగ్నేయ రైల్వేకు చెందిన ఒక అసిస్టెంటు కమర్షియల్ సూపరింటెండెంటు ఒక కంపెనీవద్ద 100 రూపాయలు లంచం తీసుకుని వారేజి చార్జీలు రద్దు చేసినందుకు ఆయనపై నేరారోపణ పత్రం దాఖలు చేయబడింది. జీవిత భీమా కార్పొరేషనుకు చెందిన ఇద్దరు ఫీల్డుఉద్యోగులు, ప్రీమియం క్రింద వసూలు చేసిన మొత్తాన్ని దుర్వినియోగం చేసినందుకు ప్రాసిక్యూటు చేయబడ్డారు.

ప్రభుత్వ శాఖల ద్వారా ముగ్గురు గెజిటెడు ఉద్యోగులతో సహా 28 ఉద్యోగులపైన చర్య తీసుకున్నారు. వారివద్దనుంచి 6,400 రూపాయలు మురరాతీసుకోవాలని ఉత్తర్వుచేశారు

18 గురు గెజిటెడు ఉద్యోగులు, 45 మంది యితరప్రభుత్వోద్యోగులపై కేసులు ఆయా ప్రభుత్వ శాఖలకుపంపబడ్డాయి.

మొహర్రం ఘర్షణలో ఆరుగురికి గాయాలు

భాగల్పూర్, జూన్ 26

ఇక్కడికి సమీపంలో గల బోల్ గాంగ్ వద్ద మొహర్రం ఊరేగింపు దారులలో ఇరువర్గాలు కొట్లాడుకోవడం వల్ల ఆరుగురికిగాయాలు తగిలాయి. ఈ సందర్భంగా 12 మంది అరెస్టు చేయబడినారు.

అధునాతనమైన

బుష్ రేడియోలపై

అదనముగా సెంట్రల్ ఎక్సైజ్ చార్జిలేదు

మరియు సులభమైన వాయిదాలకు లభించును.

* జెపి ఎలక్ట్రోనిక్స్
టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఎదుట-69, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 6806.
* వాచ్ ల్యాండ్,
అబిడ్ రోడ్, హైద్రాబాద్.
* విజయ రేడియో ఎలక్ట్రిక్ సర్వీస్,
అబిడ్ రోడ్, హైద్రాబాద్.
* శోభ ఎలక్ట్రోనిక్స్,
చిక్కడపల్లి బస్ స్టాప్ వద్ద, హైద్రాబాద్.

ఖాసాకు బందర్ మున్సిపాల్టీ జోహార్లు

సంతాప సూచకంగా సమావేశం వాయిదా

బందరు, జూన్ 26

జాతీయ సేవా సంఘం యాజమాన్యమున ఆంధ్రకేసరి హాలులో శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రి అధ్యక్షతక్రింద జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు చిట్టా బాలకృష్ణశాస్త్రి, అవుల కోటేశ్వరరావు మున్నగువారు శ్రీ సుబ్బారావు స్వరాజ్య పత్రికకు సంపాదకులుగావుండి గావించిన సేవను గురించి ఉపన్యసించిరి.

మునిసిపల్ కౌన్సిల్ వారు నిన్న సాయంత్రం 4 గంటలకు శ్రీ సన్నాల వేణుగోపాలరావు అధ్యక్షతను సమావేశమై శ్రీ సుబ్బారావు మరణమునకు చింతిల్లుతూ వారికుటుంబమునకు సానుభూతి తీర్మానము ఆమోదించిన పిమ్మట వాటి సభ వాయిదా వేయబడెను.

నిర్బంధోచిత ప్రాథమిక విద్యాప్రచారం

దివి తాలూకా లింగారెడ్డి పాలెం దాని శివారు ప్రాథమిక వుపాధ్యాయులు, గ్రామ పంచాయతీ మెంబర్లు శ్రీరామశెట్టి కోటయ్య, చిట్టిప్రోలు బసవయ్య, సమితి మెంబరు పాగోలు అభ్యుదయంతో బైలుదేరి నక్కవాని పాలెం, జరుగువానిపాలెం, జానకీపురం, పాదాల వానిపాలెం గ్రామాలన్నీ తిరిగి బ్రహ్మాండమైన ఊరేగింపు చేయించిరి. శ్రీ పాగోలు అభ్యుదయంగారు వ్రాసిన అనేక గేయాలు ప్రజలను బాగా ఆకర్షించినవి. విద్యాశాఖాధికారులు కూడా ఈ గీతమును గూర్చి బహుగా శ్లాఘించిరి. ప్రతిచోట బహిరంగసభలు జరిగినవి. (స్వ.వి)

యోట్మాల్ వద్ద జీపుకారు ప్రమాదం

నాగపూర్, జూన్ 26

నిన్న యోట్మాల్ సమీపాన ఒక జీపుకారు బాట ప్రక్కగల చెట్టుకు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు చనిపోయారు, నల్గురు గాయపడ్డారు. ఈ జీపుధార్వా ప్రాథమికారోగ్యకేంద్రానికి చెందినది. మరో బస్సుతో ఢీకొనడాన్ని డ్రైవరు తప్పించబోగా జీపు చెట్టుకు ఢీకొన్నది.

నేను అత్యంత అభిమానంతో సిఫారసు చేయుచున్నాను.

మదన్‌గారు కోత్వాల్,
హైదరాబాద్ పోలీస్ (సి.ఎ.ఆర్)
(శ్రీ బి. వి. డి. ప్రసాదరావు)
ఇంగ్లీషు నుండి తర్జుమా.

ఇట్లు వ్రాయుచున్నారు 1961 జూన్ 6 వ తేదీ డాక్టర్ లుఖ్మాన్‌గారి (నేత్ర పరీక్షా నిపుణులు) తో నేత్ర పరీక్ష చేయించుకున్నాను. వీరు నికరపరచిన అద్దములు స్వీకరించితిని వీరి ప్రావీణ్యమును పరీక్షించుటకై, వీరి అధునాతన బోరూం జనరల్ ఆప్టిషియన్ నిజాం పాహి రోడ్ హైదరాబాద్ చూచుట తటస్థించినది. వీరి నేత్ర పరీక్ష సైంటిఫిక్ పద్ధతిగానుండుట ముదావహము, నేత్రపరీక్షానంతరము వారిచ్చిన అద్దములు నాకు చాల అనువుగా నున్నవి. ఎవరికైనను నేత్రసంబంధ చికిత్స చేయించుకొనవలెననియున్న తప్పక డాక్టర్ లుఖ్మాన్‌గారి సేవ పొందగలరని గర్వముతోసిఫారసు చేయుచున్నాను. వీరికి ఇతోధిక ప్రఖ్యాతి, విజయము లభించుగాక యని కోరుచున్నాను.

సం॥ తేది 8-6-61.

మీరును నేత్రపరీక్షకు, కంటి అద్దములు పొందుటకు ప్రఖ్యాత నేత్రపరీక్షకుని సేవను పొందండి

కావలెను

ఈ క్రింది కోర్సులలో శిక్షణ పొందుటకు స్త్రీ పురుష అభ్యర్థులు కావలెను: సివిల్ ఓవర్‌సీయర్లు, సివిల్ డ్రాఫ్ట్స్‌మన్, మెకానికల్ డ్రాఫ్ట్స్‌మన్, సర్వేయర్లు (లోవర్ మరియు హయ్యర్ గ్రేడు) రేడియో ఇంజనీరింగ్ (ఒక సంవత్సరము) రేడియో మెకానికల్ కోర్స్, పోస్టు మరియు రైల్వే టెలిగ్రాఫి సిగ్నలింగ్, వైర్‌లెస్ మరియు టెలిఫోన్ ఆపరేటర్ కోర్సులు. అర్హతలు: హెచ్. ఎస్. సి. లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేక పి. యు. సి. ప్యాసై నా. తప్పినా, 5 నయాపైసలు మనియార్డరు చేసి ప్రిన్సిపాల్, భారత్ టెక్నికల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ రామకృష్ణా బిల్డింగ్స్, తిలక్ రోడ్ హైదరాబాద్ కు దరఖాస్తు పంపవలెను.

[Excellent]

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం విజయ క్షేత్ర ఋతు చతుర్థశి రా. 9-16 పుష్య రా 8-35 ఉ. 11-40 ఉ: 5-16 వరకు
(శాలివాహన శకము: 6-4-1883)
27-6-1961 మంగళవారము

"అనుభవము మింగు శాంతిం, గనునది నిర్వేద సత్ఫలకాశం బది దావిను తలఁపునకును బలుకునకు నగమ్యము గర్మముల కగోచర మనఘా."

— భారతము(శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

27 జూన్ 1961

మంగళవారము

మూడవ ప్రణాళికలో ఆరోగ్యము

మూడవ ప్రణాళికలో ఆరోగ్యము కొరకు మొట్టమొదట మూడు నూర్ల యిరువదికోట్ల రూపాయలు కేటాయించబడియుండెను. ఈ మొత్తమును దేశ అవసరాల దృష్ట్యా హెచ్చించవలసిన ఆవశ్యకత కలదని భావించబడినందున ప్లానింగ్ కమిషన్ సమగ్ర పరిశీలన గావించిన తరువాత దీనిని మూడు నూర్ల నలుబదికోట్ల రూపాయలకు పెంచినది. ఈ పెరుగుదలను దృష్టిలో నుంచుకొని, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ మూడవ ప్రణాళికలోని కార్యక్రమాలను రూపొందించినది. ఈ కార్యక్రమాలను గమనించినప్పుడు, దేశ అవసరాల దృష్ట్యా ఆరోగ్యశాఖ నిర్ణయించిన కేటాయింపులు సమంజసముగా నున్నవని వెల్లడి కాగలదు.

మూడవ ప్రణాళికలో వైద్యుల సంఖ్య తగినంతగా పెరుగగల అవకాశము గోచరించుచున్నది. కనీసము యిరువది వేల మందియైనను మూడవ ప్రణాళికలో ఆధునిక వైద్యశాస్త్రము నందు పట్టభద్రులు కాగలరని ఆశించబడుచున్నది. ప్రభుత్వ వైద్యశాలలలో సదుపాయాలను అభివృద్ధిచేసి పడకల సంఖ్యను తగినంతగా పెంచుట జరుగగలదు; నూతనముగా రెండు వేల దవాఖానాలను యేర్పాటు చేయుట జరుగగలదు. పల్లెటూళ్ళలో వైద్య సదుపాయాలను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను యీ సందర్భమున కేంద్ర మరియు రాష్ట్రాల ఆరోగ్య శాఖలు గమనించగలవని ఆశించుచున్నాము. పట్టణాలలోను, పల్లెటూళ్ళలోను కనీసమైన ఆరోగ్య సదుపాయాలు కొన్ని చేయవలసిన ఆవశ్యకత యెంతయో కలదు. ఆరోగ్యకరమైన నీరు, పరిశుభ్రత వీనిలో మిక్కిలి ముఖ్యమైనవి. ఈ రెండింటి విషయమై గట్టి యేర్పాటులు జరిగినచో, అనేక రోగాలను వ్యాప్తి జెందకుండునట్లుగా నివారించవచ్చును. కావున మన ఆరోగ్యశాఖలు యీ విషయమై ప్రత్యేక శ్రద్ధను తీసికొనగలవని విశ్వసించుచున్నాము.

మన దేశములో ప్రతి సంవత్సరము అనేక మరణాలకు కారణభూతమగుచున్న వ్యాధులు కొన్నిగలవు. మలేరియా, మశూచి, ప్లేగు, కలరా వంటి వ్యాధులను యీ సందర్భములో పేర్కొనవలసియున్నది. విదేశాలలో యీ వ్యాధులు సంపూర్ణముగా నివారింపబడిన నిదర్శనాలు కనుపించుచున్నవి. మన దేశములో గూడ సరియైన శ్రద్ధ తీసికొనినచో యీ వ్యాధుల ప్రమాదమునుండి ప్రజలను రక్షించవచ్చును. మూడవ ప్రణాళికలోని పథకాలను గమనించినప్పుడు, యీ విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసికొనుటకు నిశ్చయింపబడినదని వెల్లడి యగుచున్నది. ఇదే విధముగా క్షయ, క్యాన్సర్ వంటి వ్యాధుల చికిత్సకు, నివారణకు గట్టి యేర్పాటులు జరుగవలసి యుండును. మితసంతాన ఉద్యమానికి తగు ప్రోత్సాహము లభించవలసి యుండును. మూడవ ప్రణాళికలో యీ విషయమై ప్రత్యేక ప్రాధాన్యము యిచ్చినట్లు ఆరోగ్యశాఖ గావించిన కేటాయింపులవలన వెల్లడి యగుచున్నది.

దేశీయ వైద్యవిధానాలను ప్రోత్సహించుటకు ప్రత్యేక కార్యక్రమాలు మూడవ ప్రణాళికలో నిర్ణయింపబడినవి. ఆయుర్వేదమును అభ్యసించుటకు కావలసిన సదుపాయాలతో పాటు, యీ రంగములో పరిశోధనకు కావలసిన అవకాశాలను కల్పించవలసి యుండును. ఈ సత్యమును కేంద్ర ఆరోగ్యశాఖ గమనించినట్లు పత్రికలలో ప్రకటితమైన కేటాయింపులు స్పష్టము జేయుచున్నవి. ఆధునిక వైద్యములోను, దేశీయవైద్యములోను పరిశోధన మిక్కిలి ముఖ్యమైనది. ఆధునిక వైద్యములో పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులకు ప్రత్యేకమైన, సదుపాయాలను కల్పించుటకు నిర్ణయించనైనది. కొన్ని ప్రత్యేక రంగాలలో నిపుణులను సిద్ధము చేయవలసి యుండును. ఈ అవశ్యకతను కేంద్ర ఆరోగ్యశాఖ గుర్తించినట్లు స్పష్టమగుచున్నది. ఈ విధముగా నిర్ణీతమైన పథకాలను విజయవంతముగా అమలు చేయుట జరుగగలదని ఆశించుచున్నాము.

నాగాలాండ్ నిర్మాణం

భారత ప్రభుత్వం చేయగలంత చేసిందని శ్రీటి. ఎన్. కౌల్

లండన్, జూన్ 26

నాగాలాండ్‌కు భారత యూనియన్‌లో ప్రత్యేక స్వయం నిర్ణయాధికార రాష్ట్ర స్థాయిని కల్పించడం ద్వారా భారత ప్రభుత్వం చేయగలంత సౌకర్యం కల్పించిందనీ అంతకు మించి యికచేయగలది లేదనీ భారత డిప్యూటీ హైకమిషనర్ శ్రీ టి ఎన్. కౌల్ తెలిపారు.

నాగా జాతీయ కౌన్సిల్‌కు చెందిన సాయిధ విభాగం వారికి నాగా ప్రజల్లో మంచి పలుకుబడి ఉన్నదంటున్నారుగాని అదే నిజమైతే వారే ముందుకువచ్చి ఎందుకు ఎన్నికల్లో గెలువలేక పోయారు అని శ్రీ కౌల్ ప్రశ్నించారు.

తప్పుడు ప్రచారాలకు లోనై విధ్వంసకులుగా తయారైన నాగులు త్వరలోనే శాంతియుత ప్రవర్తకులు కాగలరని ఆయన ఆశించారు.

"ఒక గొప్ప విజయం"

సూపర్‌సానిక్ ఫైటర్ ప్రయోగంపై నెహ్రూ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 26

ఇటీవల బెంగుళూర్ హిందూస్థాన్ విమాన నిర్మాణ కర్మాగారములో తయారైన సూపర్‌సానిక్ ఫైటర్ విమానం ప్రయోగం ఒక గొప్ప విజయమని ప్రధాని నెహ్రూ వ్యాఖ్యానించారు.

హిందూస్థాన్ ఏర్‌క్రాఫ్ట్ లిమిటెడ్ (బెంగ్లూరు) జనరల్ మేనేజర్‌కు శ్రీ నెహ్రూ ఒక అభినందన సందేశం పంపారు.

ఇజ్రాయిల్‌లో కొందిశీక పునరావాసకల్పన

శ్రీ ఎం. వి. కృష్ణప్ప ప్రశంస

చెలపీవ్, జూన్ 26

ఈనాడు భారతదేశాన్ని ఎదుర్కొంటున్న అనేక సమస్యల్ని ఇజ్రాయిల్ ప్రభుత్వం తమ దేశంలో విజయవంతంగా పరిష్కారం కావించుకున్నట్లు తెలుసుకున్నానని భారత ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప అన్నారు.

శ్రీ కృష్ణప్ప తన ప్రపంచ పర్యటన సందర్భంగా ఇజ్రాయిల్ వచ్చారు. డయరీ, కోళ్ళపెంపకం పరిశ్రమల వివరాలను, విదేశాల్లో వాటిపద్ధతుల్ని గురించి తెలుసుకోడానికి శ్రీకృష్ణప్ప విదేశాల్లో పర్యటిస్తున్నారు.

కాందిశీకులపునరావాస సమస్య ఇటు ఇజ్రాయిల్‌కు అటు భారతదేశానికి ఒకే తీరుగా ఉన్నదని కూడా శ్రీ కృష్ణప్ప పేర్కొన్నారు.

ఇజ్రాయిల్ పర్యటన అనంతరం శ్రీ కృష్ణప్ప టెహరాన్ మీదుగా భారతదేశానికి బయలు దేరుతారు

బార్వాడు గ్రామంలో మధ్యాహ్న భోజనవసతి

విశాఖపట్నం, జూన్ 26

బార్వాడు గ్రామ పాఠశాలలో తేది 20 నాడు మధ్యాహ్న భోజనవసతి నేర్పాటు చేయునిమిత్తం శ్రీ రాంచందర్ రావు అధ్యక్షతన ఒక సమావేశము జరిగినది. ఈ సమావేశములో పాల్గొన్న తలిదండ్రులు చిట్టెపు సంగారెడ్డిని పాఠశాల మీద విద్యార్థుల మధ్యాహ్న భోజనవసతి సంఘాధ్యక్షునిగా ఎన్నుకొనిరి. 40 మంది పౌరులు యీ వసతి కల్పించనిత్తమై రెండు పల్లాల ఆహార ధాన్యమును విరాళంగా యిచ్చారు.

మధ్యాహ్న ఉచిత భోజనసౌకర్యమునకు శ్రీ నాగిరెడ్డి గత 21వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు.

నిరాయుధీకరణ చర్చల పరిధివిస్తృతీకరణ

రష్యాకు అమెరికా సూచన

వాషింగ్టన్, జూన్ 26

పది రాజ్యాల నిరాయుధీకరణ చర్చల సమావేశంలో 20 రాజ్యాలు పాల్గొనేట్లు అవకాశం కల్పించాలని అమెరికా రష్యాకు సూచన చేసింది. విస్తరించబడిన సమావేశంలో ఆశియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలుకూడా పాల్గొనాలని సూచించబడింది.

విస్తృత సమావేశంలో ఆశియా నుండి పాల్గొనగల దేశాలు ఇండియా పాకిస్తాన్, జపాన్, న్యూజీలాండ్‌లు అని అభిజ్ఞులు భావిస్తున్నారు.

బ్యూనోస్‌ఐర్స్‌లో శ్రీపాటిల్

బ్యూనోస్‌ఐర్స్, జూన్ 26

భారత ప్రభుత్వాహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్నటి దినమంతా బ్యూనోస్‌ఐర్స్ నగరంలోను పరిసరాల్లోనుగల ప్రకృతి దృశ్యాల్ని తిలకిస్తూ గడిపారు. గత శుక్రవారం నాడు ఆయన భారత రాయబారి కార్యాలయంలో జరిగిన విందుకు హాజరయ్యారు. ఆర్జెంటీనాలో ఉన్న భారతీయులు కూడా దీనికి హాజరయ్యారు.

నిర్బంధ ప్రాథమిక విద్యావారోత్సవం

విజయవాడ మున్సిపాల్టీచే నిర్వహణ

విజయవాడ, జూన్ 26

విజయవాడ పురపాలక సంఘము వారుజరుపుచున్న నిర్బంధ ప్రాథమిక విద్యావారోత్సవాల ముగింపుసభ నేటి సాయంత్రం గాంధీజీ పురపాలక సంఘోన్నత పాఠశాలలో జరిగింది. గుంటూరులోని ప్రాంతీయ విద్యాశాఖాధికారి శ్రీ వసుమర్తి ఆదినారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ ఎస్. రాజు, శ్రీమతి ఎస్. సీతారామమ్మ ప్రసంగించారు. శ్రీ అజిత్‌సింగ్ స్వాగతం చెప్పారు. శ్రీమతి, అజిత్‌సింగ్ వినోద ప్రదర్శన లిచ్చిన బాలబాలికలకు బహుమతులు పంచారు

లయిన్స్‌క్లబ్ సమావేశం

విజయవాడ లయిన్స్‌క్లబ్ సమావేశం బెజవాడ మెడికల్ అసోసియేషన్ హాలులో జరిగింది. అధ్యక్షులు డా॥ ఎన్. ఎన్. చారి స్వాగతం చెప్పారు. లయిన్స్‌క్లబ్ వారు స్త్రీ సంక్షేమ కేంద్రాలకు మూడు కుట్టు యంత్రాలను బహూకరించారు. ఈ యంత్రాలు శ్రీమతి అజిత్‌సింగ్, జిల్లా సంక్షేమశాఖాధికారిణి శ్రీమతి అయినవోలు సత్యవతికి ఇచ్చారు. ఆమె కృతజ్ఞత తెల్పారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ కనుపూరి సీతారామన్ నివేదిక చదివారు.

బహుమతి బాండ్ల డ్రా

బందరు వాస్తవ్యునికి ప్రథమ బహుమతి

బందరు, జూన్ 26

కృష్ణాజిల్లా నేషనల్ సేవింగ్సు ఆర్గనైజరు, శ్రీ వరదరాజు ఇలా తెలియజేస్తున్నారు: ఈనెల 1వ తేదీన తీయబడిన భారత ప్రభుత్వపు బహుమతి పత్రాల డ్రా పోటీలో రు 5ల విలువ పత్రాలకు కృష్ణాజిల్లా బందరు వాస్తవ్యులు శ్రీ శిష్లా పిచ్చయ్యకు మొదటి బహుమతి లభించింది. ఎ.బి క్రమములో మొదటి బహుమతి నొందిన పత్రము సంఖ్య 917806 బహుమతి విలువ రు. 7,500.

ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా వారోత్సవాలు

ఈ నెల 17 నుండి 23 వరకు జరిగిన ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా వారోత్సవ సందర్భముగా, నూజివీడు పంచాయతీ సమితిలోని మానుమాన్ జంక్షన్‌లోను, విస్సన్నపేట సమితిలోని పోలవరంలోను 20, 21 తేదీలలో బహిరంగ సభలు జరిగాయి. మానుమాన్ జంక్షనులో, బాపులవాడ పంచాయతీ అధ్యక్షులు, సమితి సాంఘిక విద్యా నిర్వాహకుడు, జిల్లా పబ్లిక్ రిలేషను ఆఫీసరు, మున్నగువారు ప్రాథమికవిద్య ఆవశ్యకతను తెలియజేసి, బడి ఈడుగల పిల్లలను పంపవలసిందిగా కోరారు. పోలవరములో విస్సన్నపేట సమితిఅధ్యక్షులు శ్రీ ఐ. వి. వెంకటరావు, జిల్లా కు అధికారి శ్రీ వెంకటేశ్వరరావు. సాంఘిక విద్యా నిర్వాహకుడు, శ్రీ కోటేశ్వరరావు, జిల్లా ప్రజా సంబంధాధికారి శ్రీ కె. వి. భాస్కరరావు, నిర్బంధ ప్రాథమిక విద్య వివరాలను తెలియజేశారు. పై రెండు గ్రామాలలోను ప్రణాళికా, కార్యక్రమాలపై శ్రీ మోపర్తి దాసునే హరికథ చెప్పబడింది. వేలాది ప్రజలు హాజరయ్యారు.

రూయా ఆసుపత్రికి రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

అభ్యర్థించడానికి సలహాసంఘ నిర్ణయం

తిరువతి, జూన్ 26

ఈ యేడాది డిసెంబర్ లోగా రూయా ఆసుపత్రికి ప్రారంభోత్సవం జరుపాల్సిందిగా రాష్ట్రపతి డా॥ప్రసాదును అభ్యర్థించడానికి ఎస్.వి. రామనారాయణరూయా ఆసుపత్రి సలహా సంఘం శనివారంనాడు సమావేశమై నిర్ణయించింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎల్.ఎన్. గుప్త అధ్యక్షత వహించారు.

ఈ ఆసుపత్రి పరికరాల నిమిత్తం రాష్ట్రప్రభుత్వం 5 లక్షలు మంజూరు చేస్తుంది. ఆసుపత్రికి నీటి సప్లయి నిమిత్తం 8 లక్షల ఖర్చుతో స్వర్ణముఖి నదినుండి నీరు లభింపజేసే పథకము, మెడికల్ కాలేజీ నిర్మాణము తుదిదశలో ఉన్నవి.

మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు డా॥ కె. ఎస్. రావు రూయా ఆసుపత్రి పడకల సంఖ్యను 350 నుండి 400 కు పెంచాలని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

పాలలో రేడియో ధార్మికత

కెనడాలో పరిశీలనాత్మక ప్రయోగాలు

ఒట్టావా, జూన్ 26

పాలలో రేడియో ధార్మిక స్ట్రాంటియం-90 ఏమాత్రం ఉంటున్నదో పరిశీలించేందుకు కెనడాలో ప్రయోగాలు జరిగినవనీ ఈ రేడియో ధార్మిక స్ట్రాంటియం తగ్గిపోతున్నట్లు వ్యక్తమవుతున్నదనీ, కెనడా ఆరోగ్య మంత్రి వార్‌డో మాంటిత్ కామన్స్‌సభలో చెప్పాడు.

కెనడాలో విదేశాలనుండి తూడా పంపబడిన పాలనమూనాలు పరిశీలించబడుతున్నాయనీ ఘనా, పాకిస్థాన్, బర్మాల నుండి పంపే పాలపరిశీలనకు ఒప్పందాలు కుదిరాయనీ ఆయన అన్నారు.

పి.ఎస్.పి. లో తిరుగుబాటు దార్లు

తాము లక్ష్యపెట్టబోమని శ్రీ అశోక మెహతా

మద్రాసు, జూన్ 26

తమిళనాడు ప్రాంతాలలో పర్యటించి ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక మెహతా మద్రాసుకు తిరిగి వచ్చారు.

శ్రీ పి.సి. వర్గీస్ నాయకత్వాన కేరళలో పోటీ పి.ఎస్.పి. స్థాపనకు పి ఎస్.పి. తిరుగుబాటుదారులు నిర్ణయించనున్న విషయంగురించి ప్రశ్నించగా శ్రీ అశోక మెహతా "తిరుగుబాటుదారులను మేములక్ష్యపెట్టము" అన్నారు.

వాషింగ్టన్‌లో మద్రాసు ఆర్థిక మంత్రి

వాషింగ్టన్, జూన్ 26

మద్రాసు ఆర్థిక మంత్రి సి. సుబ్రహ్మణ్యం వారము రోజులు వాషింగ్టన్ నగరంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొని బుధవారంనాటి రాత్రి బయలుదేరి న్యూయార్కు వెళ్లారు.

ఆయన న్యూయార్కులో ఆరు రోజులుండి ఆతరువాత అమెరికాలో ఆరువారాలు పర్యటిస్తారు. ఈపర్యటనలో ఆయన న్యూఇంగ్లండురాష్ట్రాలు పర్యటించిన అనంతరం కెనడా వెళ్ళి మళ్ళీ తిరిగి అమెరికావచ్చి మధ్య పశ్చిమ రాష్ట్రాలు, పశ్చిమ కొనన ఉన్న రాష్ట్రాలు పర్యటిస్తారు. ఆయన హవాయి కూడా వెళ్లుతారు.

శ్రీసుబ్రహ్మణ్యం వాషింగ్టన్‌లో ఉండగా సంప్రదింపులకోసం వాషింగ్టనుకు వచ్చినఇండియాలోని అమెరికన్ రాయబారి గాల్‌బ్రైత్‌తో కలసి మద్రాసు స్కూలు పిల్లలకి అమెరికా ప్రభుత్వం భోజన పదార్థాల సహాయం ఇచ్చిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీసుబ్రహ్మణ్యం జూన్ 15 నాడు ఇక్కడికి చేరారు. రాగానే ఒకవిందుకు వెళ్ళి విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ ప్రసంగం విన్నారు. ఆ మరునాడు మరొక విందు సందర్భంలో ప్రెసిడెంట్ కెనెడీ ఉపన్యాసం విన్నారు. వారాంతములో శ్రీసుబ్రహ్మణ్యం గౌరవార్థము వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి. ప్రక్కనే ఉన్న వర్జీనియా రాష్ట్రానికివెళ్లి యా రాష్ట్రదేశాలు చూచివచ్చారు. అక్కడ మద్రాసు ఆర్థికమంత్రి మవుంట్ వెర్నాన్‌లో అమెరికా తొలి ప్రెసిడెంటు జార్జి వాషింగ్‌టన్ గృహం సందర్శించారు.

జూన్ 20 నాడు అమెరికా కాంగ్రెసు సభ్యుడుగాఉన్న భారతీయుడు దిలీప్‌సింగ్ సాంధ్‌ను కలుసుకున్నారు. శ్రీసాంధ్ ప్రతినిధులసభ తాలూకు విదేశ వ్యవహారాల సంఘంలోకూడా సభ్యుడు. శ్రీసుబ్రహ్మణ్యంఅమెరికన్ నేషనల్ ప్రెస్ క్లబ్బు సమావేశానికి కూడా హాజరయ్యారు. ఈసమావేశములో అమెరికా కోశాంగశాఖమంత్రి డగ్లస్ డిలాన్ ప్రసంగించారు.

ఆముందురోజు మద్రాసు ఆర్థిక, విద్యాశాఖల మంత్రి అమెరికన్ ప్రజారోగ్య, విద్యా, సంక్షేమ శాఖల అధికార్లను కలుసుకున్నారు. అమెరికా ప్రతినిధుల సభకు వెళ్ళి తిలకించారు. వాషింగ్టన్‌లోని ఇండియా రాయబార కార్యాలయోద్యోగులనుకలుసుకొన్నారు.

భూములేనివారికి 6500 ఎకరాల పంపిణీ

నెల్లూరు జిల్లాలో జరిగిన కృషి

నెల్లూరు, జూన్ 26

నెల్లూరు జిల్లాలో భూములులేని పేదవారికి ఇంతవరకు 6,500 ఎకరాలకు పైగా భూమిని కేటాయించారు, భూములు లేని పేదవారికి భూముల పంపకానికి ప్రభుత్వం సంకల్పించిన పథకాన్ననుసరించి యీపంపకం జరిగింది. ఇందులో 1680 ఎకరాలు హరిజనులకు, 1160 ఎకరాలు ఇతర వెనకబడిన కులాలవారికి కేటాయించారు. మొత్తం పంపకమయిన భూమిలో ఇదిదాదాపు సగము. మిగిలిన భాగము భూములులేని పేదలకు పంచారు.

మిగతా భూములను కేటాయించే పనికూడా ప్రస్తుతం ఎనిమిది తాలూకాలలో ప్రత్యేక సిబ్బంది సాయంతో వేగంగా కొనసాగుతోంది. ప్రతినెలా చెప్పుకోదగిన వైశాల్యం పంపకమవుతున్నది.

నదీజలాల తగాదాకు ప్రధాని పరిష్కారం

శ్రీ తెన్నేటి విశ్వనాథం సూచన

హైదరాబాద్, జూన్ 26

గుల్షాతి కమీషన్ అధ్యక్షుల శ్రీ ఎన్.డి గుల్షాతి నదీ జలాలు పంపిణీ వ్యవహారంలో తమసంఘం యెలాంటి నిర్ణయానికీ రాలేదని ప్రకటించటము ఆశ్చర్యాన్ని కలిగించటమే కాక విమర్శలకు గురిఅవుతున్నదనికృష్ణాగోదావరీ నదీజలాల కార్యాచరణ సంఘ అధ్యక్షులు శ్రీతెన్నేటివిశ్వనాథం నిన్న ప్రజాపరిర్జికోఠీలో జరిగినసభలో చేసిన ప్రసంగంలో పేర్కొన్నారు.

పూర్వం ఈనదీజలాల విషయంలో ప్రముఖ భారత, విదేశీ యింజనీర్లు చాలా సూచనలు సలహాలు యివ్వటం జరిగింది. కృష్ణా గోదావరీ నదుల ప్రవాహాలను మైసూరు మహారాష్ట్ర ప్రాంతాలకు తరలించే విషయములో 1951 లో ఒక ఒప్పందం చేసుకోవటం తటస్థించింది. ఈసమస్యను పరిష్కరించుటకు ప్రధాని నెహ్రూ జోక్యం కల్పించుకోవటం అవసరమని ఆయన పేర్కొన్నారు.

జనీవా సమావేశం నానుడు బేరమేఅవుతున్నది

అయినా అంగీకారానికి అవకాశం లేకపోలేదని శ్రీ మీనన్

న్యూఢిల్లీ, జూన్ 26

జెనీవాలో జరుగుతున్న 14 రాజ్యాల లావోస్ సమావేశములో పాల్గొనడానికై భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ యీ వేళ బయలుదేరి బొంబాయి మీదుగా జెనీవాకు ప్రయాణమయి వెళ్ళారు.

లావోస్ సమస్యను శాంతియుతముగా పరిష్కరించాలన్న కోరిక ఉన్నప్పుడు అది స్పష్టమౌతున్నప్పుడు ఒక అంగీకారం ఎందుకు కుదురదో తెలియడం లేదని శ్రీ మీనన్ బయలుదేరేముందు విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

లావోస్ సమస్య పరిష్కార కృషి ఇంకా పూర్తిగా రూపుదిద్దుకోన లేదంటూ శ్రీ మీనన్ లావోస్ నాయకత్రయం ఒక అంగీకారానికి రావడం శుభ సూచకమన్నారు. ఇప్పుడిక బాధ్యతంతా జెనీవా సమావేశం మీద పడుతున్నది ఒప్పందం కుదరడానికి ఇక అంతా సహాయపడాలి. ఏమి జరుగుతుందనేది జెనీవా సమావేశ సహాధ్యక్ష రాజ్యాలగు బ్రిటన్, రష్యాల మీద ఆధారపడి ఉంటుందని శ్రీ మీనన్ తెలిపారు.

జెనీవా సమావేశం ఊరికేనానుడు బేరంగా తయారైందిగాని యీ సమావేశానికి ఒక అంతు ఉంటుందని విస్తున్నదా అన్న ప్రశ్నకు శ్రీమీనన్ జెనీవా సమావేశం నానుడుబేరంగా తయారైనమాట వాస్తవమేనన్నారు. అయినా శాంతికై ప్రతివారూ కోరుతున్నప్పుడు అంగీకారం ఎందుకు సాధ్యంకాదు అని శ్రీ మీనన్ ప్రశ్నించారు.

జెనీవాలో తాను లావోస్ నాయకత్రయాన్ని కలుసుకొనే అవకాశం ఉన్నదని కూడా శ్రీ మీనన్ తెలిపారు.

గుంటూరులో క్రీడా స్థలం ఏర్పాటు

ముఖ్యమంత్రివద్దకు రాయబారం పోవాలని నిర్ణయం

గుంటూరు, జూన్ 26

ఆట పట్ల ఆసక్తిగల పౌరులు కొందరు ఆంధ్రప్రదేశ్ భారత్ యువక సమాజం ఆధ్వర్యాన సమావేశమై, గుంటూరులోని పోలీసు పెరేడు గ్రౌండ్సును అందరికీ ఉపయోగపడే క్రీడా రంగస్థలముగా ఏర్పాటుచేసికోవాలని అందుకవసరమైన అనుమతిని పొందటానికయి జిల్లా కలెక్టరు వద్దకు ఇతర అధికారులవద్దకు రాయబారం వెళ్ళాలని తీర్మానించారు.

నగరంలోని వివిధ ఆటల క్లబ్బుల ప్రతినిధులు, లాయర్లు, తదితరులు ఈ సభకు వచ్చారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. నాగేశ్వరరావు సభాధ్యక్షత వహించారు.

ప్రాంతీయ ఫిజికల్ డైరెక్టరు మాట్లాడుచు, ఆటస్థలాలను ఏర్పాటు చేసే సందర్భంలో రాష్ట్రంలోని విశాల హైదరాబాదు తరువాత ఈగుంటూరు నగరమే అర్హతగలిగినట్టిదని, ప్రభుత్వ భవనాలదగ్గరగల పెద్దపెద్ద ఖాళీ స్థలాలను ఆటస్థలాలుగా కేటాయించటానికి కలెక్టరుకు అవకాశం గలదనీ, గనుక ఈ విషయములో వారి దగ్గరకు రాయబారం వెళ్ళటం సముచితమనీ అన్నారు.

శ్రీ మాదాసు నాగయ్య మాట్లాడుతూ, జిల్లాపరిషత్తువారు తమ భవన నిర్మాణం నిమిత్తం మొత్తం 20 ఎకరాలు ఉంచుకొనటం అవ్యాయంగాదనీ, పదిఎకరాలు వారుంచుకొని మిగతా పదిఎకరాలుగూడా తమ అధీనము క్రిందనే ఉంచుకొని ఆటల నిమిత్తము అవసరమయినప్పుడు కావలసిన వారికి ఇస్తుండాలనీ, ఇదివరకు 15 సంవత్సరాలుగా రాంజీట్రాఫీ ఆటలు,ఇతరఆటలు ఆడుతున్న స్థలంలోనే జిల్లా పరిషత్తువారు తమ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయించటం చాలా అన్యాయమనీ అన్నారు.

పదిఅయినప్పటికి, ఇష్టమయినట్లు అయితే ఇప్పుడు శంకుస్థాపన చేసిన స్థలానికి తూర్పుగా ఉన్న స్థలములో పరిషత్తువారు తమ భవనాలను నిర్మించుకొని, పడమరప్రక్క ప్రాంతాన్ని ఆటలనిమిత్తం రాంజీట్రాఫీ క్రికెట్ ఆటలవారికి, ఇతరులకు కేటాయించవచ్చుననీ అన్నారు.

కేవలం తీర్మానాలు చేయటంతో తృప్తిపడక, పనిఅయ్యేటట్లు చూడవలెననని, పనిఅయ్యేవరకు విశ్రమించరాదనీ, శ్రీ మాదాసు నాగయ్య అన్నారు.

శ్ర

పిల్లలకోసం డబ్బు వెనకెయ్యడం మరీ ఇప్పటినించీనా అని ఎప్పుడూ అనుకోకండి

అబ్బాయి పెద్దవాడవుతున్నాడు. పెద్దవడువులు చదివించి వృద్ధికి తేవాలి. అమ్మాయి ఎదుగుతోంది. ఈడొచ్చేసరికి మంచి సంబంధంచూసి పెళ్లి చెయ్యాలి. వీటన్నిటికీ డబ్బు వెనకెయ్యాలి. ఇప్పుటినించీ ఆరంభించాలి. ప్రతి నెలా విధాయకంగా ఆదా చెయ్యాలి.

అవును ఇవాళే ఆరంభించండి. ఇందుకు మాచ్యూరిటీతో రికరింగ్ డిపాజిట్ స్కీము ఒక సాధనం. లేదా సేవింగ్స్ ఎక్కౌంట్ వుంది. మీ పిల్లలు మైనర్లయినా వారిపేర పెట్టవచ్చు. లేదా స్పెషల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు తీసుకోవచ్చు.

ఇందుకు సంబంధించిన పూర్తివివరాలు మీకు దగ్గర్లోవున్న ఐ.ఒ.బి. ఏజంటును అడిగితే అన్నీ తెలియచెబుతాడు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

కేంద్ర కార్యాలయం: మద్రాసు

ఎం. టి. ముత్తయ్య చైర్మన్ వి. వి. దొరైక్కన్ను జనరల్ మేనేజర్

JWT/IOB-1398

టెండరు ప్రకటన

ఈ క్రింద వివరించిన పశువులను 1961-62 సం. లో సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు ది. 1-8-61 తేది సాయంత్రం 4 గంటల వరకు కోరబడుచున్నవి.

హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్. పశుపోషణ శాఖ డైరెక్టర్ కార్యాలయంనుండి టెండర్ షరతులను దరఖాస్తుల ద్వారా పొందవచ్చును. టెండర్లు పంపువారు ఒక్కొక్క అయిటమునకు వేరు వేరుగానీ లేక అన్నిటికి కలిసి ఒక్కటిగానీ టెండర్లు పంపవచ్చును. టెండర్లను పైన పేర్కొన్న గడువులోపుగా యీ దిగువ నుదాహరించిన కార్యాలయమునకు కవరుపై "టెండర్లు" అని వ్రాసి పంపవలెను.

పశువుల వివరములు		కావలసిన సంఖ్య సుమారుగా
1. ఒంగోలు జాతి ఎద్దులు	...	70
2. ఒంగోలు జాతి ఆవులు	...	20
3. ముర్రాజాతి దున్న పోతులు	...	210
4. హల్లికార్ జాతి ఎద్దులు	...	60
5. హల్లికార్ జాతి ఆవులు	...	20
6. మాల్విజాతి ఎద్దులు	...	25
7. మాల్విజాతి ఆవులు	...	20
8. దివోని జాతి ఎద్దులు	...	4
9. బికనీర్ జాతి గొఱ్ఱెలు (యాగ్రి)	...	286
10. మాండ్యజాతి గొఱ్ఱెలు	...	104
11. జమ్నాపారి గొఱ్ఱెలు	...	34
12. బళ్ళారి జాతి గొఱ్ఱెలు	...	210

డైరెక్టర్

పశుపోషణ శాఖ, ఆంధ్రప్రదేశ్

హైదరాబాద్-4

వివేకవర్ధినీ ఎడ్యుకేషన్ సొసైటి.

గౌలిగూడ-హైదరాబాద్-దక్కన్.

అశోక్ థియేటర్ సమీపమున వివేకవర్ధినీ హైస్కూలు భవనపు ఆవరణలో తెలుగు మీడియంతో

ప్రాథమిక పాఠశాల

1-7-1961 నుండి ప్రారంభించబడుచున్నది.

తరగతులు ఉదయం 7-30 నుండి 11-30 వరకు జరుగును.

అందరికి ప్రవేశము గలదు.

వివరములకు వ్యక్తిగతముగాను లేక వ్రాత పూర్వకముగా సూపర్‌వైజర్, వివేకవర్ధినీ ఎక్సెల్‌సియర్ మాధ్యమిక పాఠశాల విభాగమునకు వ్రాయండి:

(ఆర్. బి. మాధేకర్)

గౌరవ కార్యదర్శి.

A. A.

నేటి రాత్రి నేటి రాత్రి

ఎస్, అండ్ పి. ఫిలిమ్స్:

ముసుగు వీరుడు

సాయి, సుబ్బలక్ష్మి యొక్క నృత్యములు గేవాకలర్‌లో చూపబడును.

రాహత్ రిగల్

ముషీరాబాదు. ఖైరతాబాదు.

ఆటలు: 6-30, 9-30 గం॥

30-6-61 నుండి: చిత్రా-సికింద్రాబాద్

—వాణీ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

నైవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్

అమెరికా సహాయం గురించి

రాయబారి గాల్‌బ్రైత్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 26

ఇండియాలో బొగ్గు ఉత్పత్తిని హెచ్చించటములో తోడ్పడటానికి ఎనిమిదిమంది అమెరికన్ గనుల నిపుణులను పంపటానికి వీలు కలిగించే ఒప్పందము ఒకటి ఇండియా- అమెరికా ప్రభుత్వాల మధ్య జరిగినట్లు రాయబారి గాల్‌బ్రైత్ యిటీవలి పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఇండియాలోనే ఉక్కు పరిశ్రమ ఇంజనీర్లకు శిక్షణయిచ్చే సంస్థను ఏర్పాటు చేయటములో హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ సంస్థకు తోడ్పడటానికి నలుగురు అమెరికన్ నిపుణులను పంపే మరొక ఒప్పందము కూడా ఈ రెండు దేశాల మధ్య జరిగినట్లు రాయబారి గాల్‌బ్రైత్ వెల్లడించారు.

అమెరికానుంచి ఈ మొదటి ఒప్పందము పరంగావచ్చే బొగ్గునిపుణులలో అయిదుగురు ఇండియా నేషనల్ కోల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కి బీహారులో రామగర్ బొగ్గు గనులను కొత్తగా అభివృద్ధి పరచటములో తోడ్పడతారు. ఈ కొత్త గనులలో ఏటా 15 లక్షల టన్నుల బొగ్గు లభిస్తుంది. ఈ ప్రాజెక్టు క్రింద ఒక కోల్ వాషరీని నిర్మించి నిర్వహించటానికి ఏర్పాటు ఉన్నది.

మిగతా ముగ్గురు అమెరికన్ నిపుణులు మద్రాసు రాష్ట్రములోని నైవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్‌లో పనిచేస్తారు.

1964 నాటికి ఏటా 35 లక్షల టన్నుల లిగ్నయిట్‌ను ఉత్పత్తి చేయాలని నైవేలీ కార్పొరేషన్ తలపెట్టింది. ఆ తరువాత ఈ ఉత్పత్తిని సాలుకు 60 లక్షల టన్నులకు పెంచుతారు.

ఈ రెండు ప్రాజెక్టులకు చేసే సహాయము 20 లక్షల రూపాయలకు సమానమైంది. ఇందులో 3,00,000 డాలర్లు, డాలర్ల రూపములోనూ మిగతాది రూపాయలుగాను ఇవ్వబడుతుంది.

హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్‌కి నిపుణుల్ని పంపే ఒప్పందము ఇప్పుడు అమలులోఉన్న కార్యక్రమాన్ని కొనసాగించటమే అవుతుంది. ప్రస్తుతము అమలులోఉన్న ఒప్పందము ఇప్పటికి 295 మంది ఇండియన్ ఇంజనీర్లకు అమెరికాలో, టి. సి. ఎం. (అమెరికన్ సాంకేతిక సహకార సంస్థ) ఆధ్వర్యాన శిక్షణ ఇప్పించబడింది. మరి 300 మంది ఇతర ఇంజనీర్లకు కూడా ఫోర్డు ఫౌండేషన్ పథకము క్రింద అమెరికాలో శిక్షణ ఇవ్వబడింది. ఇండియాలో తన ఉక్కు పరిశ్రమను ఇప్పటి 33 లక్షల టన్నుల నుంచి 66 లక్షల టన్నులకు పెంచాలని నిర్ణయించుకొనటముతోనూ, మరొక ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్ప తలపెట్టటముతోనూ ఇంకా 1400 మందికి ఇట్లా శిక్షణ అవసరమవుతుందని అంచనా వేయబడింది.

హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ ఇండియాలోనే ఇటువంటి ట్రెయినింగు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నది. దీనికి అమెరికన్ టి. సి. ఎం. ఒక ముఖ్య ట్రెయినింగు సలహాదారును, ముగ్గురు శిక్షకులను పంపుతుంది. వీరు ముగ్గురు రూర్కేలా ఫ్యాక్టరీలో పనిచేస్తారు. ఈ పథకానికి రూపాయలుగాని, డాలర్లు గాని మొత్తం 1,76,000 డాలర్లు (8 లక్షల రూపాయలు) అవుతుంది.

.....

విజయవాడలో నదీ జలాల ఆందోళన దినం

విజయవాడ, జూన్ 26

కృష్ణా గోదావరి నదీజలాల వివాదము పురస్కరించుకొని 1951 ఒప్పందాన్ని తిరుగ తోడడానికి జరుగుతున్న ప్రయత్నాలపట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజానీకపు తీవ్రనిరసన-ఆందోళనలు నిన్న యిక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో తీర్మాన రూపంగా వ్యక్తం చేయబడ్డాయి.

నదీజలాల దినోత్సవం సందర్భంగా నిన్న యీ బహిరంగసభ జరిగింది. అఖిలపక్ష సమ్మేళనం ఆధ్వర్యాన జరిగిన యీ సభకు శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య (కాం. ఎం పి) అధ్యక్షత వహించారు.

శ్రీ తైలం. పోచంపాడు ప్రాజెక్టులకు తక్షణమే మంజూరీ యివ్వవలసిందిగా కూడా తీర్మానంలో అభ్యర్థించబడింది.

అంతకు పూర్వం విజయవాడ వీధుల్లో పెద్ద ఊరేగింపు జరిగింది.

——

ఋషికేశ్ వద్ద బస్సుప్రమాదంలో మృతుల సంఖ్య 32

న్యూఢిల్లీ, జూన్ 26

బదరీ-కేదార్ రూటులో తోతాగటివద్ద గత శనివారంనాడు జరిగిన బస్సు ప్రమాదంలో మృతుల సంఖ్య 32 కు పెరిగింది.

మరణించిన వారిలో 16 గురు పురుషులు, మరో 16 గురు స్త్రీలు ఉన్నారు.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

బుధవారం జూన్ 28

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 కర్ణాటక గాత్ర సంగీతము, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే). 1-00 మహిళా సమాజం, 1-30 లయ విన్యాసం 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి వలె, 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్ దూ), 7-00 తె-వా, 7-15 ఆంధ్రి భాగవత్ కే ప్రసంగ్: రంతిదేవ్ కా త్యాగ్ ప్రసంగము (హిందీ) తె బి. భీమసేన్, 7-30 రేడియో వార్తావాహిని, 7-45 విరామ సంగీతం, 7-45 పోటీ అటల సమీక్ష ఐ. రమణరావు, 7-55 విరామ సంగీతం, 8-00 ఇల్లు నాటిక, 8-3 కాశ్మీర్‌లో వేసవి: ప్రసంగము-నరేంద్ర లూథర్. 8-40 విరామసంగీతం 8-45 సుబద్ధ సంగీత్, 9-00 ఆం-వా, 9-15 ఉ.వా, 9-30 జాతీయ కార్యక్రమము, 9-50 సుగమ్ సంగీత్, 10-00 నియాజ్ అహ్మద్ ఖాన్ 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హయిదాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-20 హైదరాబాద్ ఎ వలె, 6-45 ప్రసారసమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 కర్ణాటక గాత్ర సంగీతం, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వలె, 9-15 గోల్కొండ సంగీత నాటకము నుండి గీతాలు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం, 1-30 ఎ. వెంకటేశ్వర రావు: వయొలిన్. 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 "రేడియో వార్తావాహిని, 7-40 లలిత సంగీతం: పి. బసవకుమారి, 8-00 నాటిక, 8-30 ఎ ఐ. ఆర్. వాద్యబృందం, 9-00 ఆం-వా, 9-15 లలితసంగీతం: పి. బసవకుమారి, 9-30 ఢిల్లీనుండి ఆంగ్లప్రసంగం, 9-50 ఎ. వెంకటేశ్వర రావు: వయొలిన్, 10-10 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

——

ప్రపంచంలో 17 లక్షల రకాల మొక్కలు

బొటానికల్ డైరెక్టరీ తయ్యారీ కృషి

వాషింగ్‌టన్, జూన్ 23

ప్రపంచ వ్యాప్తంగాపరిశోధకులకు ఉపయోగపడేటందుకు వీలుగా ప్రపంచంలోని చెట్ల వివరాలు తెలియజేసే ఒక బ్రహ్మాండమైన ప్రపంచ వృక్ష దర్పణం నేషనల్ సైన్సు ఫౌండేషను సహాయముతో తయారవుతున్నది. మొత్తము ప్రపంచములో 17 లక్షల రకాల మొక్కలు ఉన్నవని అంచనా వేశారు. వాటిని వర్గం, కుటుంబం. జాతి, కోవలవారిగా ఇంటర్నేషనల్ బిజినెస్ మెషిన్ (ఐ.బి.ఎమ్.)కంప్యూటర్లలో విడదీస్తున్నారు. 50 సంపుటాల్లో తయారయ్యే ఆ కేటలాగ్‌లో ప్రముఖ వృక్షశాస్త్రవేత్తల రచనలు కూడా ఉంటవి. వేర్వేరు ప్రదేశాల్లోని శాస్త్రవేత్తలు వేర్వేరు సమయాల్లో పనిచేస్తూ ఒక మొక్కకే వేర్వేరుపేర్లు పెట్టటం మూలముగా కలిగిన అయోమయ పద్ధతినితీసివేయదర్పణం పరిష్కరిస్తుందని ఆశిస్తున్నారు.

కాంగో పార్లమెంటు సమావేశం

లోవానియం నగరంలో ఏర్పాట్లు

లియోపాల్డువిల్, జూన్ 26

కాంగో పార్లమెంటు సమావేశాలకు హాజరయ్యే నిమిత్తము కొందరు ప్రతినిధులప్పుడే లియోపాల్డువిల్ నగరము చేరారు. వారికి ప్రభుత్వము వసతులేర్పాట్లు చేసింది, ఐక్యరాజ్య సమితి రక్షణ సౌకర్యాలు కల్పించింది.

లోవానియం యూనివర్సిటీ నగరములో ఐక్యరాజ్యసమితి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసింది కూడా. న్యూయార్క్‌నుండి భద్రతా వ్యవహారాల నిపుణులు 12 మంది కూడా యిక్కడికి చేరారు.

సమితి శకటాలు లోవానియం యూనివర్సిటీ ప్రాంతములోనికి ప్రవేశించగా ఎవరో మొదట్లో వాటిపై రాళ్ళు విసిరారు.

లోవానియం యూనివర్సిటీలో 40 మంది విద్యార్థులు, వంద మంది అధ్యాపకులు ఉన్నారు. నగర ఆసుపత్రిలో 800 మంది రోగులున్నారు, ఈ నగరములోని యిళ్లలు. ఉద్యోగులు, పౌరులు అంతాకలిసి 2 వేల మంది ఉన్నారు. వీరందరూ కాంగో పార్లమెంటు సమావేశము సందర్భముగా నగరాన్ని ఖాళీ చేయాల్సి ఉంది.

.....

సానుభూతి సందేశాలకు డా॥ చెన్నారెడ్డి కృతజ్ఞత

50 రోజులపాటు నగరంలో నుండరట

హైదరాబాదు, జూన్ 26

"తన కుమారుడు శ్రీ కృష్ణారెడ్డి మరణమువల్ల డా॥ ఎమ్. చెన్నారెడ్డి లాలాగూడా నివాస గృహాన్ని ఖాళీ చేసి స్వగ్రామానికి వెళ్ళారు. స్వగ్రామమును, యితర ప్రాంతాలను దర్శించి వారు తిరిగి ఆగస్టు 14న నగరానికి తిరిగి వస్తారు"అని ఒక పత్రికా ప్రకటన చేయబడింది.

మరో పత్రికా ప్రకటన ద్వారా కృష్ణారెడ్డి మృతిపట్ల వ్యక్తిగతంగాను, లేఖల ద్వారాను సానుభూతి తెలిపిన స్నేహితులకు, బంధువులకు శ్రీ చెన్నారెడ్డి కృతజ్ఞత తెలిపారు. ఈ సానుభూతి సందేశాలు తనకు తన భార్యకు దుఃఖభారాన్ని సహించే శక్తి నిచ్చాయని ఆయన తెలిపారు. సంతాప తీర్మానాలు చేసిన నిజాంకళాశాల అధ్యాపక వర్గానికి, విద్యార్థులకు, మోమిన్‌పేట బ్లాకు సమితికి, యితర సంస్థలకు డా॥ రెడ్డి ప్రత్యేకముగా కృతజ్ఞత తెలియజేశారు. ప్రతి యొకరికి వ్యక్తిగతముగా కృతజ్ఞత తెలుపలేకున్నందుకు ఆయన విచారము వెలిబుచ్చుతూ పత్రిక ద్వారా తెలియజేయు కృతజ్ఞతే వ్యక్తిగతముగా తెలుపబడిన కృతజ్ఞతగా భావించాలని డా॥ చెన్నారెడ్డి కోరారు.

——

అమెరికాలో తొలి అల్యూమినమ్ వంతెన

పిటర్‌స్బర్గు(పన్సిల్వేనియా), జూన్ 26

అమెరికాలో మొట్ట మొదటి సారిగా అల్యూమినమ్ వంతెన నిర్మిస్తున్నారు. 97 అడుగుల పొడవు 24 అడుగుల వెడల్పుగల ఆ వంతెన 48,000 పౌన్లు- అంటే ఆవే కొలతలు గల ఉక్కువంతెన బరువులో మూడో వంతు బరువు ఉంటుందని రేనాల్డ్సు మెటల్ కంపెనీ అధికారి ఒకరు చెప్పారు. పటిష్ఠంగా ఉండి, తుప్పు పట్టక ఉండేటందుకు ప్రత్యేకంగా ఆ అల్యూమినం మిశ్రమ లోహాన్ని తయారు చేశారు. అపమటాక్స్ నదిమీద నిర్మింపబడే ఆ వంతెన ఆగస్టులో పూర్తి కావలసి ఉన్నది.

——

రైల్వేగేటు నిర్మాణం పట్ల నిర్లక్ష్యం

భువనగిరి - జగదేవపురం రోడ్డు పరిస్థితి

భువనగిరి, జూన్ 26

భువనగిరి నుండి జగదేవపురం వరకు పి. డబ్ల్యు. డి. శాఖవారు రోడ్డు నిర్మాణముచేసి దాదాపు 5సంవత్సరములు కావచ్చుచున్నది. 2 మైళ్ల తర్వాత రోడ్డుకు రైల్వేదారి అడ్డముగా నున్నది. దానికి గేటు నిర్మాణము కాలేదు. అందుకు బండ్ల వారికి చాలా ఇబ్బంది కల్గుచేకాక చెర్వులోనుండి బండ్లు పోవలసివచ్చుచున్నది. ఈ చెర్వుదారి బాగులేదు. పి. డబ్ల్యు. డి. శాఖవారు రైల్వేశాఖ అధికార్లను కలసి త్వరలో గేటు నిర్మాణమునకు తగు శ్రద్ధవహించగలరని భువనగిరి తాలూకా ప్రజానీకముకోరుచున్నారు.

(మా. వి.)

పౌనేబుస వాసపారాలు

మెర్చంట్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, జూన్ 26

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్లు బియ్యం	57-50 62-00
గుజ్జులు ,,	62 00 63-00
నెం 19 నెంబర్లు	58-50 63-00
దొడ్డు బియ్యం	56-00 57-00
గర్కలు	54-00 56-00
వానకరాంలు	61-00 63-00
బంగారుతీగలు	63 50 65 50
గొట్టెబియ్యం	52-00 53-00
24 నెంబర్లు	64-00 66 50
ఎస్. కె. కె. బియ్యం	64 00 66-00
కొత్త సాంబర్లు	67-00 75-00
పాతసాంబర్లు	68-00 78-00
కుసుమబియ్యం	61-00 62-00
పచ్చజొన్నలు	85-00 84-50
చట్టిజొన్నలు	88-00 86-00
తెల్లజొన్నలు	88-00 40-50
పసుపు	120-00 122-0
కందులు పెద్దవి	49-00 44-50
కందులు చిన్నవి	88-00 89-00
మినుములు	55-00 59-00
సెనగలు	45-00 47-50
పెసలు	58-00 62-00
వులవలు	86-00 86-50
బెల్లం	24-00 44-00
మిరపకాయలు	90-00 150-00
చింతపండు	65-00 98-00
వుల్లిగడ్డ	16 00 20-00
యెల్లిగడ్డ	40-00 70-00
తెల్ల నువ్వులు	125-00 140-00
ఆముదాలు	70-00 71-00
దనియాలు	84-00 86-00
కుసుమలు	55-00 57-00
యిలాతిపల్కు పెద్దది	118-00 121-00
యిలాతిపల్కు సం॥18	84-00 91-00
బన్‌సిగోధుమలు	56-00 62-00
శర్బతి గోధుమలు	48-00 54-00
పత్తిగింజలు	32-00 37-50
కందిపప్పు	58-00 59-50
కందిపప్పు చిన్నది	51-00 52-00
సెనగపప్పు	49-00 55-50
మినుపపప్పు	74-00 75-00
పెసరపప్పు	74-00 78-00
పల్కునూనె 10 కిలో	22-19 22-25
కల్నిపిండి	26-00 26-25
అనుములు	38-00 42-50

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు వచ్చవచ్చును తెప్పించుకోవచ్చును.

.....

హాకీ క్రీడాకారుడు శ్రీ హెన్రీపాల్ మృతికి సంతాప ప్రకటన

హైదరాబాదులోని ప్రముఖ హాకీ క్రీడాకారుడు శ్రీ హెన్రీపాల్ మృతికి సంతాపాన్ని తెలుపుతూ స్థానికహాకీ అసోసియేషన్ మాజీ కార్యదర్శి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ ఒక సానుభూతి ప్రకటనచేశారు. దానిలోఆయన కుటుంబానికి సహాయము చేయుటకై ఒక నిధిని యేర్పాటుచేయవలసిందని హాకీ అసోసియేషన్ సభ్యులకు సూచించారు.

ఆయుర్వేద విద్యాపీఠ పరీక్షలు

ఢిల్లీలోని అఖిలభారత ఆయుర్వేద విద్యాపీఠానికి సంబంధించిన సప్లిమెంటరీ పరీక్షలు హైదరాబాదుకేంద్రంలో వచ్చే సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు జరుగుతాయి. ఈపరీక్షలు రుసుంచెల్లించడానికి జులై 25 వ తేదీని ఆఖరుగడువుగా నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

——

మేయర్ నిర్ణయానికి రామచంద్రన్ హర్షం

హైదరాబాదు, జూన్ 23

మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ హైదరాబాదు-సికిందరాబాదు ప్రాంతాలలోని మురికివాడలలో రెండు మాసాలకొక పర్యాయము తాను మకాము చేయడానికి నిశ్చయించుకొన్నందుకు భారతసేవక్ సమాజ్ శిబిరాల నిర్వహణాధికారి మేజర్ రామచంద్రన్ ఆయనను అభినందించారు. కార్పొరేషన్ సభ్యులు కూడా యిదే పద్ధతిని అవలంబించి వారి వారి నియోజక వర్గాలలో మకాం పెట్టాలని రామచంద్రన్ సూచించారు.

——

భాసా సుబ్బారావుగారి స్మారక సభ

పామర్రు జూన్ 26

జూన్ 23వ సాయంత్రము 4గంటలకు శ్రీ దత్తాత్రేయ విద్యాలయములో భారత సమితి యధ్యక్షముగా శ్రీ భాసా సుబ్బారావుగారి స్మారక సభ జరిగింది.

శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావుగారు స్మారక సభకు అధ్యక్షత వహించారు శ్రీ యుతుతి. వీరాంజనేయులు, చాగంటిశరభయ్యగార్లు శ్రీ సుబ్బారావుగారి జీవితవిశేషములను గురించి ప్రసంగించారు వారి యాత్మకు శాంతి చేకూర్చగలందులకు భగవంతుని ప్రార్థించారు.

హైదరాబాదు అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్

హోటల్ జాన్, పబ్లిక్ గార్డెన్స్ ఎదుట, హైదరాబాద్.

ప్రకటన

నగరమునకు 9 మైళ్ళ దూరమున హైదరాబాద్- పటంచేరు రోడ్డుమీద "హోటల్ ఫారం గచ్చిబౌలి" అనే ప్రదేశమున సుమారు 2725 ఎకరములలోగల వంట చెఱకుకు పనిచ్చు చెట్లుకొని తీసుకొను హక్కులు యీ ఆఫీసు ఆవరణలో 23-6-1961 బుధవారం సా॥ 3-0 గం. దిగువ సంతకముచేసిన వారిచే బహిరంగ వేలములో అమ్మబడును.

కోపరేటివ్ సొసైటీల రిజిస్ట్రార్ చే భాయపరచబడుటకుఅట్టిఎక్కువ పాట అంగీకరించ బడును. పాటను అంగీకరించిన తరువాత ప్రాథమిక డిపాజిట్‌గా వెంటనే పాట మొత్తమునుండి 50% చెల్లించవలెను. మిగిలిన మొత్తము రిజిస్ట్రార్ పాట భాయపరచిన తేదినుండి 10 రోజులలోపున చెల్లించవలెను. చెల్లించని పక్షములో ప్రాథమిక డిపాజిట్ 50% స్వాధీనపరుచుకోబడును. రిజిస్ట్రార్ భాయపరచిన తరువాత గెలుపొందిన వెండర్ దారు అసోసియేషన్‌తో అగ్రిమెంట్ కుదుర్చుకొనవలెను. ఈ సందర్భమున ఎట్టి వివాదములైనా వచ్చేయెడల అట్టి వాటికి కోపరేటివ్ సొసైటీస్ రిజిస్ట్రార్ అధికారములో తుది నిర్ణయము చేయబడును. రిజిస్ట్రార్ పాటను అంగీకరించని యెడల ప్రాథమిక డిపాజిట్ వాపసు యివ్వబడును.

చింతచెట్లు, మామిడిచెట్లు, సీతాఫలపు చెట్లు, పెద్దవన్ పండ్ల చెట్లు మరియు ఎక్స్‌యిజ్ డిపార్టుమెంటు స్వాధీనములో వున్నచెట్లు యీ వేలమునుండి తీసివేయబడును. ఈ కంట్రాక్టు భాయపరచిన తేదినుండి 6 మాసములు వుండును. అటు తరువాత వేలంలో కొన్న వారికి చెట్లు కోయుటకు ఎట్టిహక్కు వుండదు.

హైదరాబాద్ (కె. వి. సుబ్బారావు)

29-6-61 స్పెషల్ ఆఫీసర్.

హైదరాబాద్ & సికింద్రాబాద్ టైర్ సిండికేట్

ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ల రిజిస్ట్రేషన్ కార్డులలో దిగువ నంబర్లు గలిగి యుండి ఇంతవరకు టైర్లు సప్లయికానట్టివారు, హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ రోడ్‌లో గల మా కార్యాలయములో సంప్రదించవచ్చును. టైర్లు తీసుకొనే సమయమున వాహనము యొక్క ఇన్స్యూరెన్స్ సర్టిఫికెట్ చూపించవలసి యుండును.

7.00-20 నెంబర్లు 134 మాత్రమే

7.50-20 నెంబర్లు 52 నుండి 67

8.25-20 నెంబర్లు 155 మాత్రమే

9.00-20 నెంబర్లు 165 మాత్రమే

8-7-61 సాయంత్రం వరకు టైర్లు యివ్వబడును.

విజయవంతమైన 47 వ వారం!

భారతాధ్యక్షుని బహుమతి పొందిన ఉత్తమ హిందీ చిత్రం

నూతనముగా 3,000 అడుగుల వార్తా ఫిలిమ్ చూపబడుచున్నది.

"ఏ ఇషక్ యే దునియా వాలే బేకార్ కి బాతే కర్తే హై"

కె. ఆసిఫ్ మొగల్-ఎ-ఆజం

ప్యాలెస్ హైదరాబాదు.

ప్రతిరోజు 3 ఆటలు: 1-45, 5-45 మరియు 9-30 గం॥

(Bahar) —తెమినివిడుదల.

జూన్ 29న గొప్ప విడుదల

11 అకాడమీ బహుమతులు పొందిన

ఎమ్. జి. ఎమ్స్: బెన్‌హర్

(సినిమాస్కోప్ అండ్ టెక్నికలర్)

ప్రతిరోజు 2 ఆటలు: 5-00, మరియు 9-30.

ఆదివారము, సెలవు రోజులలో ఉ॥ 10-30 గం. ప్రత్యేక ఆట.

రేట్లు: రు. 3-50, 3 00, 1-50, 0-90.

రు. 3-50, రు. 3-00 తరగతులకు ఉ॥ 10-00 నుండి 1-00 గం॥ సా॥ 6-00 నుండి 9-30 కు అడ్వాన్సు బుకింగ్.

ప్లాజా- సికింద్రాబాద్

(Screen) ఫోన్: 65555.

8 వ సంయుక్త వారం!

మద్రాసు సినీ లేబరేటరీ సమర్పించు జూపిటర్స్:

కత్తిపట్టిన రైతు

తా: ఎమ్. జి. రామ్‌చంద్రన్, పద్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎం. సరోజ, టి. మధురం.

కమల్ అజంతా రాజరాజేశ్వరి

హైదరాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

ఆటలు:- 6-00 మరియు 9-30 గం.

Nima. —అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

బొంబాయిలో కుంభవృష్టి

బొంబాయి, జూన్ 25

నేటి ఉదయం గంటకు 58 కిలోమీటర్ల వేగంతో వీచిన గాడ్పు, కురిసిన భారీ వర్షం వల్ల రైళ్ళ రాకపోకలకు, విమానాలు దిగడానికి అంతరాయం ఏర్పడినది. బొంబాయి నగరపు వివిధ ప్రాంతాలలో 12 ఇండ్లు కూలాయి. నల్గురికి గాయాలు తగిలాయి. చాలా చెట్లు కూలి పడినవి

ఐ.పియస్. తదితర పరీక్షలకు వెళ్ళు అభ్యర్థుల సౌకర్యార్థం ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ నిర్వహించు ఉపన్యాసాలలో రెండవ ఉపన్యాసం "భారతీయ సమైక్యత" అను అంశంపై పురాతత్వశాఖ డైరెక్టరు, పబ్లిక్ వర్క్స్ శాఖ సహాయకార్యదర్శి శ్రీ ఎన్. రామేశన్ చే జూన్ 27న సాయంత్రం 6 గంటలకు గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ కార్యాలయములో యివ్వబడుతుంది.

నేటి రాత్రి

బాల్యస్నేహమును భక్తిరసముగా చిత్రించిన పౌరాణిక చిత్రం.

తా॥ కన్నాంబ, సి. యస్. ఆర్, రఘురామయ్య, ముక్కామల

సాగర్ - హైదరాబాద్. ఆటలు 2-30, 6-00, 9-30

అలంకార్ - సికింద్రాబాద్ ఆటలు: 6-15, 9-30

రామా- వరంగల్. జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల

నేటి నుండి 29 గురువారం వరకు రోజు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీలు ఏ. వి. ఎమ్. వారి

నాగుల చవితి (తెలుగు)

జమున, జానకి, పద్మనాభన్.

కమల్ టాకీస్ చాదర్ ఘాట్.

నగర వార్తలు

సామూహిక ప్రార్థన

నాంపల్లి హుమాయూన్ నగర్ లో నిన్న ఉదయము సామూహిక ప్రార్థన జరిగినది. ప్రార్థనానంతరము శ్రీ ఎన్. బాలసుందరం, శ్రీ బాబురావు పాఠశాలలు, వయోజన విద్య, గాంధీ స్మారకనిధి యొక్క పంచముఖకార్యక్రమము గురించి ప్రసంగించారు, జులై 2వ తేదీన పాతమల్లేపల్లిలో సామూహిక ప్రార్థన జరుగును.

ఆంధ్రప్రదేశ్ గ్రేన్ అండు సీడ్సు మర్చంట్స్ సంస్థ

ఆంధ్రప్రదేశ్ గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం జూన్ 23 న జరిగి ఈ దిగువ కార్యకర్తలు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు:

శ్రీయుతులు కె సీతయ్య గుప్త (అధ్యక్షుడు), మోహన్ లాల్ వ్యాస్ (ఉపాధ్యక్షుడు), కల్వ సూర్యనారాయణ (ఉపాధ్యక్షుడు), సత్య నారాయణ గుప్త (గౌరవ ప్రధాన కార్యదర్శి), కె. వెంకటరత్నం (గౌరవ సంయుక్త కార్యదర్శి), మహవీర్ ప్రసాద్ (గౌరవ కోశాధిపతి).

అరుంధతీ మహాసభ నూతన కార్యవర్గ నియామకం

హైదరాబాద్, జూన్ 26

అరుంధతి మహాసభకు అధ్యక్షురాలుగా యెన్నికయిన రాష్ట్రశాసన సభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి సంస్థ కార్యవర్గానికి యీ క్రిందివారిని నియమించారు. ఉపాధ్యక్షులు శ్రీయుతులు యం. లక్ష్మయ్య, జి దానయ్య, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీ సి. రామచంద్రరావు, శ్రీమతి సి. ఆశాదేవి, శ్రీ బి. వెంకటస్వామి, శ్రీ ఎస్. బి. కృష్ణారావు, కోశాధికారి శ్రీ బి. వెంకట్రామ్.

యమన్ రాజుచే యువరాజుకు విస్తృతాధికారాలదత్తం

లండన్, జూన్ 26

యమన్ రాజు ఇమాం అహమద్ అనారోగ్యకారణాలవల్ల తన కుమారుడు యువరాజు యయిర్ మొహమ్మద్ యల్ బదర్ కు రాజ్యనిర్వహణ విషయంలో విస్తృతాధికారాలను దత్తంచేసినట్లు ఒక రేడియో ప్రసారం వెల్లడించింది.

ఈమధ్యే ఇమాం పై అహమద్ హత్యాప్రయత్నం జరిగి గాయపడినందున ఆయనమంత్రులు, కొండతెగల నాయకులు యిచ్చిన సలహా ననుసరించి ఆయన పైచర్య తీసుకొన్నట్లు తైరోలోని విశ్వసనీయమైన ఒక యమన్ ప్రతినిధివల్ల తెలిసింది.

(1 వ పేజి తరువాయి)

ఈవిషయంలో ఒక సంఘటనను ఉదాహరిస్తూ "నేను పంజాబు జైళ్ళలో కలిసిన ఒక యువకబోయినితో వింత అనుభవం కలిగింది అతడు తన వాక్చాతుర్యంతో నన్ను సానుభూతి చూపేట్లుచేశాడు. కనుక అతనిని కొన్నిరోజులపాటువిడుదలచేయుటకు నేను నిర్ణయించా. విడుదలచేయబడిన తర్వాత తానుకూడ ఒక సామాన్య పౌరుడననే నమ్మకం కలిగించేట్లు ప్రవర్తించాడు. గడువు తరువాత తిరిగి జైలుకురాగా శిక్షగడువు పూర్తిశాకున్నా నేను అతనిని విముక్తిచేశాను. విముక్తిపొందుటతోడనే పంజాబు ప్రభుత్వ పౌరసంబంధశాఖలో ఉద్యోగం స్వీకరించాడు. ఈఉద్యోగనియామకం అతనిని తిరిగి దొంగతనాలు చేయుటనుండి అరికట్టింది. ఇపుడతడు సాధారణ పౌరుడుగా అందరితో కలిసి మెలసి తిరుగుతూ సాంస్కృతిక కార్యక్రమాల్లోను, చలనచిత్ర పరిదర్శనాల్లోను పాల్గొనుచున్నాడని విని నేను చాలా సంతోషించా. అతనిపేరు వార్తాపత్రికలద్వారాఅందరికీ పరిచితమే. అతడే మొన్న మొన్నటివరకు "గజదొంగ జగ్గా" యిపుడు జగ్గా లేక జగత్ సింగ్ అని పిలువబడుచున్నాడు. అతని పాతస్నేహితుడొకడు తిరిగి వృత్తిని స్వీకరించుటకు యెంతబలవంతపెట్టినా పోక తనకుతానే పోలీసుల కప్పజెప్పుకొమ్మని ఆస్నేహితునికి సలహాయిచ్చాడు." అని శ్రీ సచార్ వివరంగా తెలిపాడు.

నేరస్థులలో బాలనేరస్థులపట్ల ప్రత్యేక శ్రద్ధవహించాలని ఉపన్యాసాంతమునగవర్నర్ సలహాయిచ్చాడు

సదస్సు జులై 8వతేదీతో ముగుస్తుంది.

అల్జీరియా తిరుగుబాటు దారుల దాడి

ఇద్దరు మహమ్మదీయులు, ఒక యూరోపియన్ మరణం

ఒరాన్, జూన్ 26

అల్జీరియా తిరుగుబాటు దారులు నిన్న జరిపినదాడుల ఫలితంగా ఇద్దరు మహమ్మదీయులు, ఒక యూరోపియన్ చనిపోయారు. మరో ముగ్గురు గాయపడినారు.

పశ్చిమ అల్జీరియా రేవు నగరము పెక్కు రేవులపై తిరుగుబాటుదారులు దాడులు జరిపారు. మొదట మందుగుండు ఆయుధాలతో ఒకఅంబులెన్సుపై దాడి జరుపగా అపాయమేమీ జరుగలేదు. తత్క్షణమే ఒక మహమ్మదీయుడు పోలీస్ వ్యక్తిపై గ్రెనేడ్ ప్రయోగించాడు. కాని అది పేలలేదు. పోలీస్ ను అయత్తపరచుచుండగా ఒక మహమ్మదీయుడు ఒక యూరోపియన్ పై దాడి జరిపి తీవ్రంగా గాయపరచాడు.

ఒక హేర్ డ్రెస్సింగ్ షాప్ లో ఒక మహమ్మదీయుడు మరో మహమ్మదీయుని కంఠంలో రివాల్వర్ పేల్చి చంపాడు. విల్లేసోవిల్లేలో ఒక మహమ్మదీయుడు మరో మహమ్మదీయునిచే వధింపబడ్డారు. కాల్పులకు భయపడి ఒక యూరోపియన్ కారు నదుపులో నుంచలేకపోగా అది ఒక జైలుగోడకు ఢీకొని ఆయన తీవ్రంగా గాయపడి తర్వాత మరణించాడు.

నైజీరియా ఆర్థిక ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, జూన్ 26

మొన్నరాత్రి ఇక్కడికివచ్చిన నైజీరియా ఆర్థిక ప్రతినిధివర్గ నిన్న ఉదయము కేంద్రఆర్థిక మంత్రితో సమావేశము జరిపింది. భారత ప్రభుత్వం పంచవర్ష ప్రణాళిక ద్వారా ఆర్థిక సాంఘిక రంగాలలో ఏ విధంగా అభివృద్ధిని సాధిస్తున్నదీ ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి ఆ ప్రతినిధివర్గానికి వివరించారు.

బంగారు దొంగ వ్యాపారికి జామీన్ రద్దు

బొంబాయి, జూన్ 26

బంగారు దొంగ రవాణా కేసులో ఫ్రాంసిస్ జెల్లో అను వ్యక్తిని ప్రెసిడెంట్ మేజిస్ట్రేట్ ఒక లక్షరూపాయల జామీనుపై విడుదల చేయగా ప్రభుత్వ కోరికపై బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఛిటాలే జామీన్ ను రద్దుపరచాడు.

మజాగాన్ న్యాయస్థానంలో కేసు విచారించబడుచున్నపుడు జెల్లోకు రు. 15 వేలపై జామీను లభించింది. కాని కోర్టుకు హాజరు కాలేనని కొన్ని కారణాలుచూపి జూన్ 16 న అనుమతిపొంది న్యూఢిల్లీ నుండి రోమ్ కు విమానంలో బయలుదేరుటకు యత్నించుచుండగా నిర్బంధించి తిరిగి తేబడి కోర్టుకు హాజరు కాకుండా యిచ్చిన అనుమతిని రద్దుచేస్తూ మేజిస్ట్రేట్ తిరిగి ఒక లక్షరూపాయల జామీనుపై విడుదల చేశాడు. అందుకే ప్రభుత్వం జామీన్ ను రద్దుపరచాలని హైకోర్టును కోరింది ఆ కోరిక ప్రకారమే హైకోర్టు జామీనును రద్దుచేసింది.

ఖిలాయ్ ఉక్కుకర్మాగారంలో పని చేస్తున్న బిలెట్ మిల్ దృశ్యం.

ఉస్మానియా రుసుముల సమస్య:

రిజిస్ట్రార్ ప్రకటనకు విద్యారి కార్యాచరణ సమితి జవాబు

హైదరాబాదు, జూన్ 26

ఉస్మానియా విశ్వ విద్యాలయం, యిటీవల కళాశాలలో చదివే విద్యార్థులనుంచి వసూలుచేసే కాలేజీ ఫీజాలను పెంచుతున్నట్లు చేసిన నిర్ణయం పట్ల ఆందోళన జరుపుటకయి ఏర్పాటు చేయబడ్డ విద్యార్థుల ఉన్నత కార్యాచరణసమితి నిన్న ఒకప్రకటనచేసింది. ట్యూషన్ కయి చెల్లించేరుసుము, లోగడ 1958లో వున్నదానికన్నా ఇప్పుడి మార్పు జరిగి నందువల్ల 50 శాతానికి పెరిగిందని, ఉదాహరణకు ఎల్. ఎల్. బి. (ప్రిలియస్) కుండే రుసుము అప్పట్లో రూ. 80లు వుండేదని 1959 లో అది రూ. 45 లకు, 1961 లో రూ. 60 లకు పెరిగిందని, ఆ విధంగానే బి. ఏ. తరగతికి ఆరోజులల్లో రూ. 27 లు తర్వాత యిప్పుడు రు. 45లకు పెరిగిందని ప్రకటనలో వివరించబడినది. ఈరుసుముల పెరుగుదలను దామాషా ప్రకారం పరిశీలిస్తే నూటికినూరు శాతానికి లా తరగతుల విషయంలో అధిగమించినట్లు తోస్తున్నది. బి. ఏ. తరగతి విషయములో 66 శాతానికి అభివృద్ధి అయింది. ఈ జీతాల హెచ్చింపును అంగీకరిస్తే బి. ఏ. డిగ్రీ, లా చదువులకయి కాలేజీలలో చెల్లించే త్రైమాసిక రుసుము యిదివరకుకన్నా అదనముగా మరో 15 రూపాయలు పెరిగినట్లు కనబడుతున్నది. ఈ అంకెలు నిజాన్ని దాచలేవు ఈ రుసుముల హెచ్చింపు వల్ల పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులకు కళాశాలలో వారు చేరే సమయంలో యిబ్బందులను కల్పించక మానవు.

ఈ సంవత్సరం ప్రభుత్వం నుంచి విశ్వ విద్యాలయానికి గతంలో కన్నా అధికంగానే గ్రాంటు లభించింది. ఈ పరిస్థితులలో యిప్పుడు రుసుములు హెచ్చించటం అనవసరం.

యూనివర్సిటీ భవనాలు, ల్యాండ్ స్కేప్ గార్డెన్ లనిర్వహణకు రు. 5లక్షలు వెచ్చించ పూనుకోవటంకూడనిపని ఈ విషయంలో జెనారస్, అణ్ణామలై విశ్వ విద్యాలయాలు అనుసరించిన పద్ధతిలో పొదుపు పథకాన్ని అమలుపరచటం అవసరం.

ఆంధ్రా యూనివర్సిటీలో వున్న రుసుములతో యిక్కడి రుసుములను పోల్చిచూస్తే తక్కువగానే వున్నట్లు కనపడతాయి. యిరుగుపొరుగు ప్రాంతాలలోని విశ్వ విద్యాలయాలలో చదివే విద్యార్థులు కూడ యీ విషయములో యిదేమాదిరి ఆందోళన చేస్తున్న సంగతి అందరికీ తెలిసినదే. విశ్వవిద్యాలయ ఆవరణవరకు బస్సులు నడిపేందుకు రూ. 80 వేలు అనవసరంగా పెట్టుబడి పెట్టటం జరిగింది. పౌరులకు ఉచితమయిన రవాణాసౌకర్యాలు కల్పించే బాధ్యత ప్రభుత్వము స్వీకరించిన తర్వాత విశ్వ విద్యాలయం ఆర్. టి. సి. కి సొమ్ముచెల్లించవలసిన అవసరమేమీలేదు

యూనివర్సిటీ రిజిస్ట్రార్ రుసుముల హెచ్చింపు గురించి యిచ్చే వివరణను సంజాయిషీని దృష్టిలో పెట్టుకోవద్దని యీ సంఘం రుసుముల తగ్గింపుకయి చేస్తున్న కృషికి దోహదం చేయవలసిందని విద్యార్థుల తల్లిదండ్రులకు పోషకులకు దానిలో విజ్ఞప్తి చేయబడినది.

ఆదిలాబాదు కలెక్టరేట్ మాజీ సూపరింటెండెంటుశిక్షను ఖాయపరుస్తూ సెషన్స్ తీర్పు

ఆదిలాబాద్, జూన్ 26

ఆదిలాబాద్ జిల్లాకలెక్టర్ కార్యాలయానికి చెందిన మాజీ సూపరింటెండెంట్ జహీదుల్ ఖాదరీకి క్రిందికోర్టు విధించిన ఒక సంవత్సరము సాధారణ శిక్షను నూరురూపాయల జుర్మానాను స్థిరపరుస్తూ ఆదిలాబాదుజిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి శ్రీ డి. సుబ్బారావు తీర్పునిచ్చారు.

జహీదుల్ ఖాదరీ లెక్కలను తారుమారుచేసి రు 2,500 దుర్వినియోగపరచాడనే అభియోగంపై క్రింది కోర్టు పైశిక్షను విధించింది

మతపాక్షిక శక్తుల విజృంభణ

ఆంధ్ర ప్రదేశ్ రిపబ్లికన్ పార్టీ కార్యనిర్వాహక వర్గ ఆందోళన

సికింద్రాబాదు, జూన్ 26

ఆంధ్రప్రదేశ్ రిపబ్లికన్ పార్టీ కార్యనిర్వాహక వర్గం నిన్న నిచట సమావేశమయి మతపాక్షిక శక్తులు విజృంభించు చున్నందున తీవ్రఆందోళనను వ్యక్తపరుస్తూ తీర్మానించింది.

మతపాక్షిక శక్తులు తిరిగి విజృంభించుటకు కాంగ్రెసు పార్టీయే కారణమని తీర్మానంలో ఆరోపించబడింది.

మరో తీర్మానంద్వారా నదీజలాల వివాద విషయంలో 1951 ఒడంబడికను ప్రజలు విడువరాదని కోరనైనది ఆంధ్రప్రదేశ్, మయిసూర్, మహారాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీ అధికారంలో నుందని యీ పార్టీ ఢిల్లీలో అధిష్ఠానవర్గాన్ని ఒత్తిడి చేయలేకుండా యుండనీ, యిట్టి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు భంగకరంగా కేంద్రం ప్రవర్తిస్తే ఆంధ్ర ప్రభుత్వం తలఒగ్గే సూచనలున్నవని తీర్మానంలో భయాందోళన వెలిబుచ్చబడింది.

ఎన్నికలు, భూపంపకం, మితిమీరుచున్న ఆహార విదార్థాల ధరలవిషయమై కూడ కార్యనిర్వాహక వరము తీర్మానాలు చేసింది.

ఆరువేలవిలువగల పరిధాన్యం సేకరణ

నెల్లూరుజిల్లాలో పాఠశాలలందు మధ్యాహ్నపుభోజనాలనిమిం

నెల్లూరు, జూన్ 26

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనవసతి ఏర్పాటు చేసే నిమిత్తం, నెల్లూరు, కోవూరు తాలూకాలలో ఇంతవరకు 17వుట్ల పరిధాన్యం సేకరించడం జరిగింది. ఈ ధాన్యం ఖరీదు ఆరువేలరూపాయలను మించి వుంటుంది. వదాన్యులు, స్థితిపరులు అయిన రైతులవద్దనుండి విరాళాల ద్వారా యీధాన్యాన్ని సేకరించారు.

జిల్లాలోను వెనుకబడిన సమితి ప్రాంతాల్లో 20 మధ్యాహ్న భోజన కేంద్రాలు నిర్వహించేందుకు యీ ధానాన్ని ఉపయోగిస్తారు. ఇప్పటికే పదికేంద్రాలకు కావలసిన ధాన్యాన్ని సరఫరాచేశారు వాటిలో కొన్ని అప్పుడే పని ప్రారంభించాయి.

జిల్లాలోని బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్లకుకూడా స్థితిపరులైన రైతుల వద్ద స్థానికంగా పండి, తెలకగా లభ్యమయే ధాన్యాలను సేకరించి, వీలైనన్ని, పాఠశాలలో మధ్యాహ్న భోజనవసతి ప్రవేశపెట్టవలసిందిగా ఆదేశించారు. ఈపంటకాలంలో విరాళాలు విరివిగా లభిస్తవనికూడా అధికారులు అశిస్తున్నారు.

ఉప్పునీటిని మంచినీరుగా మార్చే యంత్రం

ప్రెసిడెంటు కెన్నెడీ ప్రచార భోత్సవం

ఫ్రీపోర్టు (టెక్సస్), జూన్ 26

సముద్ర జలంనుంచి మంచి నీటిని తయారుచేసే తొలి యంత్రాలయానికి ప్రెసిడెంటు కెన్నెడీ ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు. "ఉప్పునీటినుంచి మంచినీటిని తయారుచేయటం మానవుని పురాతన స్వప్నాల్లో ఒకటి. ఇది యదార్థ మవటానికి ఈ యంత్రాలయం ప్రముఖపాత్ర వహిస్తున్నది" అని ప్రశంసించారాయన.

వాషింగ్టన్ లో వైట్ హౌస్ నుంచి ఆయన ఒక మీట నొక్కితే రిమోట్ కంట్రోలు విధానం మూలంగా 1500 మైళ్ళ దూరానఉన్న ఆయంత్రాలయం పనిచేయ ప్రారంభించింది. "ఎడారులు సస్యశ్యామల మవటానికి" ప్రపంచ వ్యాప్తముగా జరిగే ప్రయత్నాల్లో ఆ యంత్రాలయం నిర్వహించే పాత్రను శ్రీ కెనెడీ వివరించారు.

ఈ విధానము నిర్దుష్టమై, ఆర్థికముగా విజయవంతమయితే "ప్రపంచ ప్రజలందరికీ ముఖ్యముగా ఎడారుల్లోనూ, సముద్రతీరాల్లోనూ ఉండేవారికి" వరప్రసాదము లాంటిదని ప్రెసిడెంటు కెనెడీ చెప్పారు.

వాషింగ్టన్ నుంచి ప్రసారమైన ఒక ప్రసంగములో ఆయన అన్నదిది: ఈ శతాబ్దము పూర్తిఅయ్యే లోపుగానే మానవుడు సముద్రజలాన్నుంచి మంచినీటిని తక్కువ ఖర్చుతో తయారు చేసుకోగలడనే టందుకు ఎన్నో శాస్త్రాధారాలు కనిపిస్తున్నవి. ఆ శుభదినము ఆసన్నమయినప్పుడు ఎడారులన్నీ సస్యశ్యామలాలయినట్లు కళ్ళారా చూడగలము.

"ఈదేశం ప్రస్తుతం నిర్వహిస్తున్న ఇతర విజ్ఞాన శాస్త్ర కృషికంటే ఈ ప్రయత్నం అనేకవిధాల ఎంతోముఖ్యమైనది.

"అన్ని ప్రదేశాలలోనూ ప్రజానీకానికి ఎంతో సేవచేయగలదు. మరి ఏ ఇతర శాస్త్ర ప్రగతికంటే కూడా ఈ మంచినీటి పథకం లేమితో బాధపడుతున్న ప్రజలజీవితాలను ఉద్ధరించగలదు".

ఉప్పునీటిలోని ఉప్పునూ, మంచినీటినివేరుచేసే పరిశోధనా విజ్ఞానాన్ని ప్రపంచంలో సమస్త దేశాలకువిస్తరింపజేసి ఈ కార్యకలాపాలలో ప్రపంచ నాయకత్వాన్ని అమెరికా వహిస్తూనే ఉంటుందని శ్రీ కెనెడీ వాగ్దానము చేశారు.

"ఫ్రీ పోర్టు యంత్రాలయములో మెక్సికన్ గల్ఫులోని ఉప్పునీటి నుంచి రోజుకు 10 లక్షలగాలన్ల (38,00,000 లిటర్ల) మంచినీటి తయారు చేస్తున్నారు. ప్రస్తుతం అక్కడ ఒకగాలను మంచినీరు తయారయ్యేటందుకు అయ్యే ఖర్చుదృష్ట్యా ఆనీరు ప్రయోగాత్మక ప్రయోజనాలకుతప్ప ఆర్థికంగా గిట్టుబాటు కాదు.

ప్రారంభోత్సవానికి వైస్ ప్రెసిడెంట్ జాన్సన్, దేశీయాంగ మంత్రి స్టూవర్టు ఎల్. యూడల్ హాజయ్యారు.

శ్రీ జాన్సన్ తాను ఆసియాలో 29,000 మైళ్ళ దూరం పర్యటించినప్పుడు మంచినీటిని గురించి గడ్డుసమస్యలు ఎదుర్కొంటున్న అనేకదేశాలు పర్యటించానని, ఇప్పటినుంచి వివేకవంతంగా వ్యవహరిస్తే ఇక్కడ గానీ, విదేశాలలో గానీ నీటి ఎద్దడిఅంటూ ఉండదనీ ఆయన చెప్పారు.

"జలం అయితే అనంతరంగానే ఉన్నది. భూమిఉపరితలంలో నాల్గింట మూడువంతుల ప్రదేశం జలమయం. అయితే మనం ఎదుర్కొంటున్న సమస్య ఏమిటంటే ఆర్థికంగా సుళువుగా ఉండే పద్ధతుల్లో ఉప్పునీటినీ, మురికినీటిని మంచినీరుగా మార్చి ఆ నీరును అవసర ప్రదేశాలకు చౌకగా చేరవేయటం" అన్నారాయన.

వెయ్యి గాలన్ల మంచి నీరును సుమారు ఒక డాలరు వ్యయంతో తయారు చేయగల 12,55,00 డాలర్ల ఫ్రీపోర్టు నీటి మార్పిడి యంత్రాలయాన్ని "నవ యుగోదయ" మని ఆయన వర్ణించారు.

టెక్సస్ రాష్ట్రంలోని ఈ పట్టణవాసులు 14,000 మంది ఆ యంత్రాలయం విజయవంతంగా పని చేస్తున్నదని ఇప్పటి తెలుసుకొన్నారు. ఆ నీరు రుచి చూశారు. దానిలో స్నానం చేశారు. బట్టలు ఉతకటానికి ఉపయోగించారు. అక్కడిలోతు బావు లన్నిటికీ కొత్తగా తయారయిన ఈ నీటికి ఎలాంటి వ్యత్యాసం కల్పించలేదన్నారు.

సముద్రజలాన్ని మురికినీటిని పరిశుద్ధపరిచేటందుకు అమెరికాకాంగ్రెసు మంజూరుచేసిన 2 కోట్ల 20 లక్షల డాలర్లతో ప్రభుత్వం నిర్మించదలచుకొన్న 5 యంత్రాలయాల్లో ఫ్రీపోర్టు యంత్రాలయం ఒకటి. తక్కినవాటిని కాలిఫోర్నియా, వెస్టర్ (దక్షిణ డకోటా) రూత్వెల్ (న్యూ మెక్సికో), లైడ్స్విల్ బీచ్ (ఉత్తరకరోలైనా)లో నిర్మిస్తారు.

ఆ యంత్రాలయాలు ఒక్కొక్క దానిలో ఒక్కొక్క నూతన విధానం అవలంబించి చూస్తారు. ఫ్రీపోర్టు యంత్రాలయంలో "లాంగ్-ట్యూబుల్ వర్టికల్ డిస్టిలేషను" విధానాన్ని అనుసరిస్తున్నారు. దీనిలో ఉప్పునీరును ఆవిరి అయ్యేటంతవరకూ కాస్తారు. ఆ ఆవిరి చల్లారి స్వచ్ఛమైన నీరుగా మారుతుంది.

కుల వర్గ విభేదాలులేని సమాజం

విద్యార్థులకు రాష్ట్రపతిఉద్బోధ

పూనా, జూన్ 26

కుల విభేదాలు వర్గవిభేదాలూలేని సమాజాన్ని సృష్టించాల్సిందిగా రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ విద్యార్థుల్ని కోరారు. విద్యార్థులు తమ విద్యార్జన పూర్తిఅయిన పిమ్మట యీకృషికై శ్రద్ధవహించాలనిఆయన అన్నారు.

పూనాలో భారత దళిత సేవక సంఘం నిర్వహిస్తున్న కాస్మోపాలిటన్ హాస్టళ్ళకు చెందిన వందమంది బాలబాలికలు, కార్యకర్తలు రాష్ట్రపతి డా॥ ప్రసాద్ ను నేడు కలిశారు వారికి సంఘాధ్యక్షుడు శ్రీ పి. ఎన్. రాజభోజ్ నాయకత్వం వహించారు.

కులాలు, మతాలు, వర్గాలదృష్టితో ఆలోచించకుండా మొత్తం జాతి దృష్టితో విద్యార్థులు పని చేయాలని రాష్ట్రపతి ఉద్బోధించారు.

శ్రీ రాజభోజ్ రాష్ట్రపతికి ఒక మెమోరాండం సమర్పించారు.

ట్రాన్స్ పోర్టు కార్యాలయం మార్పు

హైదరాబాద్, జూన్ 16

హైదరాబాదులో మొఘ్రంజాహీ రోడ్డులోని సమాచార పౌరసంబంధములశాఖ కార్యాలయం ప్రక్కన గల రాష్ట్ర ట్రాన్స్ పోర్టు అథారిటీ, ట్రాన్స్ పోర్టు కమీషనరు కార్యాలయము మాసాబ్ టాంక్ వద్ద నున్న "హిమాయత్ మంజిల్" అనే పైవేటు భవనంలోనికి మార్చబడినది. ట్రాన్స్ పోర్టు కమీషనరు శ్రీ డి. బసవరాజు, ఐ. ఏ. ఎస్. కార్యాలయంలో కొత్త ఫోను నెంబరు 84442. ఆయన ఇంటిలోని ఫోను నెంబరు 2828.

న్యూయార్కుపత్తి

న్యూయార్కు,	జూన్ 26
ప్రారంభం	33-46
ముగింపు	34-14

తిరుపతి పరిసర బంజర్ల స్వాధీనం

ఆంధ్ర ప్రభుత్వం చే కమిటీ ఏర్పాటు

తిరుపతి, జూన్ 26

తిరుపతిలోను తిరుపతి పరిసరాల్లోను స్థాపించబడుతున్న అనేక సంస్థల ఉపయోగం కోసం ప్రభుత్వానికి, ప్రయివేటు వ్యక్తులకు సంబంధించిన బంజరు భూముల్ని స్వాధీనపరచుకొనే వ్యవహారాల్ని త్వరపడడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఒక కమిటీని వేసింది.

ఈ కమిటీకి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్ శ్రీ ఎస్. గోవిందరాజులునాయుడు అధ్యక్షుడుగా నియమింపబడ్డారు.

ఈ కమిటీలో సభ్యులుగా తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ నుండి, టౌన్ ప్లానింగ్ శాఖ నుండి కూడా ప్రతినిధుల్ని తీసుకుంటారు. ఈ కమిటీలోని ఇతర సభ్యులు వీరు: చిత్తూరు జిల్లాకలెక్టర్ బషీర్ మహ్మద్ తహిర్, తిరుపతి తిరుమలై దేవస్థానాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సి. అన్నారావు, శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వెంకట్రామయ్య.

జనన, మరణముల నమోదు

సికింద్రాబాద్, జూన్ 26

సికింద్రాబాదు పౌరుల సౌకర్యార్థమై, అక్కడ కుమ్మరగూడ మునిసిపల్ చికిత్సాలయావరణలో గల జనన, మరణముల విభాగం, సెలవులతో సహా ప్రతి రోజు ఉదయము 7 గంటల నుంచి 8 గంటల వరకు తెరిచి వుంచడానికి నిశ్చయించబడినది. జననంగానీ, మరణంగానీ సంభవిస్తే అవిషయాన్ని నివేదించకపోవడం 1955 వ సంవత్సరపు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టంక్రింద నేరంగా పరిగణించ బడుతుంది. అలా జరిగినప్పుడు నేరస్తుడికి 100 రూపాయలువరకుకూడా జరిమానా విధించవచ్చు. కాబట్టి సికింద్రాబాదు పౌరులు జననాలను, శిశువు జన్మించిన ఎడు రోజులలోపుగానూ, మరణాలకు వ్యక్తి మరణించిన 24 గంటల లోపుగాను పై కార్యాలయంలో నివేదించి జననమరణాల అంకెలను సరిగా వుంచడంలో మునిసిపల్ ఉద్యోగులతో సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది.

హైద్రాబాద్ పాలిటెక్నిక్

సాగంజ్ - హైద్రాబాదు

హైద్రాబాదు పాలిటెక్నిక్ లో 26-6-1961 తేదీలోపు ప్రవేశముకొరకు విద్యార్థులచే కొన్ని అభ్యంతరములు మాకు చేరినందున మొదటి సంవత్సరపు డిప్లమా కోర్సులో ప్రవేశముకొరకు దరఖాస్తులు పెట్టుకొనుటకు ఆఖరు తేది 26-6-61 నుండి 5-7-61 వరకు పొడుగించడమైనదని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

సం॥
ప్రిన్సిపాల్.

30-6-61 తేదీన మ్యాట్నీతో విడుదల!

భరణీ వారి

బాటసారి

తా॥ భానుమతి, నాగేశ్వరరావు, జానకి, సూర్యకాంతం, వంగర, రమణమూర్తి, లింగమూర్తి, రామన్నపంతులు.

నిర్మాత, దర్శకుడు: పి. రామకృష్ణ

కమల్ టాకీస్ హైద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు.

శ్రీనివాస్- వరంగల్. —నవయుగ

ఆటలు: 2-30, 6-00, 9-30.

29-6-61 (గురువారం) సా॥ 3-30 గం॥ విడుదల

పతన్ జల్స్ వారి వారంట్

(పయోవృద్ధులకు మాత్రమే)

తా॥ అశోక్ కుమార్, షకీల్, పతంజల్, కక్కూ, రాజ్ మెహరా, పాలన్.

దర్శకత్వం: కిదార్ కపూర్.

ఒకే పర్యాయం:

లిబర్టీ బషీర్ బాగ్. ప్రకాష్ మంగల్ హాట్.

ఆటలు: 3-30; 6-30; 9-30 గం॥

తదుపరి మార్పు: ప్యారడైజ్- సికింద్రాబాద్.

—అన్నపూర్ణ పిక్చర్స్ రిలీజ్.

8 వ వారం!

గీతా పిక్చర్స్

ఋష్యశృంగ (తెలుగు)

చిత్రా సికింద్రాబాద్. విజయలక్ష్మి అమీర్ పేట లక్ష్మి వరంగల్

ఆటలు: 6-00 మరియు 9-30.

—శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారం!

సిందూర్ ఫిల్మ్స్ సమర్పించు

ఎవరు దొంగ?

తా: బి. సరోజాదేవి, ఉదయకుమార్, వీరప్ప, రాజగోపాల్.

ప్రభాత్ హైద్రాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్. శ్రీనివాస్ వరంగల్.

ఆటలు: 6-00, 9-30.

(Nima) —ఉదయశ్రీ పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda PublicationsL at the Golkonda Printing Press, Hyderabad (A.